

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**గూగుల్ ఎంవోయూ లోకేష్ కృషి**
సీఎం చంద్రబాబు ప్రశంసం
2






## ప్రతి సమస్యా పరిష్కరించాల్సిందే

- ఆర్థికేతర సమస్యలపై ఫోకస్ పెట్టండి
- వాటిని నిర్లక్ష్యం చేస్తే సహించను...
- ప్రజా ప్రతినిధులకూ ప్రాధాన్యతనివ్వండి
- వచ్చే కలెక్టర్ల సదస్సులో జీరో పెండెన్సీ ఉండాలి
- పరిష్కారంకాని సమస్యను అర్థవంతంగా చెప్పండి
- కలెక్టర్లకు సీఎం చంద్రబాబు నాయుడు సూచన
- జూన్ నుంచి నవంబరుకు 1.69 లక్షల ఫిర్యాదులు
- 1.39 లక్షలు పరిష్కరించామన్న అధికారులు

3

## నీటి బిందువుకు సర్కారు దోసిలి

- జల సంరక్షణకు సత్వర చర్యలు చేపట్టాలి
- భూగర్భ జలాల పెంపుపై దృష్టి సారించాలి
- కలెక్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం
- 2027 జూన్‌నాటికి పోలవరం పూర్తి చేస్తాం
- జలవనరుల ముఖ్య కార్యదర్శి సాయిప్రసాద్

3

## ‘పీపుల్స్ ఫస్ట్’ పాలసీ!

- మనం పెత్తందార్లం కాదు.. ప్రజా సేవకులం
- హెల్దీ.. వెల్దీ.. హ్యాపీ మన నినాదం, లక్ష్యం
- మానవీయ కోణంలో సమస్యల పరిష్కారం
- వైసీపీ హయాంలో పోర్టులు, సెజ్‌లూ కబ్జాలే
- 13న స్వర్ణాంధ్ర -2047 విజన్ డాక్యుమెంట్
- పాలనలో వేగం మరింత పెంచుదాం
- జిల్లా కలెక్టర్ల రెండో సమావేశంలో సీఎం

2

## థాంక్యూ.. గూగుల్!

- విశాఖలో వ్యూహాత్మక పెట్టుబడులకు ఏపీతో ఒప్పందం
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సమక్షంలో ఎంఓయూ
- ఉమ్మడి ఏపీ మాదిరిగా పెద్దఎత్తున ఐటి అభివృద్ధి: గూగుల్ ప్రకటన

4

## జిల్లాలిక పరుగులే!

- విజన్-2047 డాక్యుమెంట్‌ను ప్రస్తావించిన సీఎం
- వినూత్నంగా ప్రణాళికలు, వాటి అమలు
- కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

3



## రాళ్లు, రప్పల్లోనే భవిష్యత్‌ను చూపిన దార్శనికుడు చంద్రబాబు

- ఆయన విజన్ ఫలితమే నేటి సైబరాబాద్
- ఆయన నేతృత్వంలో పనిచేయడం మన అదృష్టం
- ప్రజల మేలు కోసం, రాష్ట్రం బాగు కోసం సమష్టిగా పని చేద్దాం
- పాలసీలు ఎంత మంచివైనా అమలు చేసే బాధ్యత మీపైనే ఉంది
- గత పాలకులు వ్యవస్థలను నాశనం చేశారు
- జిల్లా కలెక్టర్ల సదస్సులో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

7

## సీఎం చంద్రబాబు బాటలో నడుద్దాం



- ఏపీ పునర్నిర్మాణానికి కలిసి పనిచేద్దాం
- ముఖ్యమంత్రి తపనంతా రాష్ట్ర అభివృద్ధి గురించే
- ఆయన పనితీరు అందరికీ మార్గదర్శకం
- జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆర్థికమంత్రి పయ్యావుల

8

## టెన్త్, ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

- వచ్చే మార్చి 1 నుండి 20 వరకు ఇంటర్ పరీక్షలు
- 17 నుంచి 31 వరకు టెన్త్ పరీక్షలు
- విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి: మంత్రి లోకేష్



- వివరాలు 9,10లో..

సీఎం చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా..

## విజన్-2047 లక్ష్యంగా ముందుకు



- పేదలకు మెరుగైన జీవనం కోసం డిప్యూటీ సీఎం పవన్ తపన
- ఏపీకి బ్రాండ్ అంబాసిడర్‌గా మంత్రి లోకేష్
- ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులు కలెక్టర్లే
- భూ సమస్యలను పరిష్కరిద్దాం
- రాష్ట్రాభివృద్ధికి అందరం కలిసి పనిచేద్దాం
- జిల్లా కలెక్టర్ల సదస్సులో రెవెన్యూ మంత్రి అనగాని

8

కూటమి ప్రభుత్వం ఆరు నెలల విజయాలపై

## చర్చకు వచ్చే దమ్ముందా?

- నీ తొత్తు సజ్జలను పంపిస్తావా..నువ్వే వస్తావా?
- జగన్‌రెడ్డికి టీడీపీ నేతలు టీడీ జనార్దన్, వర్ల రామయ్య, గురజాల మాల్యాద్రి సవాల్
- ఐదేళ్లలో వ్యవస్థలను భ్రష్టుపట్టించి రాష్ట్రాన్ని లూటీ చేశావు
- నీ కుంభకోణాలు బయటపడ్డాయనే దుష్ప్రచారం
- ఆరు నెలల్లోనే కూటమి ప్రభుత్వం 400 మంచిపనులు చేసింది

- వివరాలు 5,6లో..

## వైసీపీ భూకబ్జాలపై ఫిర్యాదుల వెల్లువ

- అర్జీలు స్వీకరించిన ప్రతిభా భారతి, గల్లా మాధవి

6

## ఏపీలో బ్యాడ్మింటన్ అకాడమీ ఏర్పాటు చేయండి

- బ్యాడ్మింటన్ కోచ్ గోపీచంద్‌కు శాప్ ఛైర్మన్ రవినాయుడు వినతి

11

## మంగళగిరిలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

- మంత్రి లోకేష్ ఆదేశాలతో పంపిణీ చేసిన స్థానిక నేతలు

9

చైతన్యరథం

# 'పీపుల్స్ ఫస్ట్' పాలసీ!




- మనం పెత్తందార్లం కాదు.. ప్రజా సేవకులం
- హెల్దీ.. వెల్దీ.. హ్యాపీ మన నినాదం, లక్ష్యం
- మానవీయ కోణంలో సమస్యల పరిష్కారం
- వైసీపీ హయాంలో పోర్టులు, సెజ్‌లూ కబ్జాలే
- 13న స్వర్ణాంధ్ర -2047 విజన్ డాక్యుమెంట్
- పాలనలో మరింత వేగం పెంచుదాం
- జిల్లా కలెక్టర్ల రెండో సమావేశంలో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో ప్రతి అధికారీ పెత్తందారులా కాకుండా ప్రజాసేవకుడిలా పనిచేయాలని, 'పీపుల్ ఫస్ట్' అనేది మన విధానమని, 'హెల్దీ -వెల్దీ -హ్యాపీ' మన నినాదం కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలను అధికారిలా కాకుండా.. మానవతా కోణంలో చూడాలన్నారు. ప్రజలతో మన ప్రవర్తన మర్యాద పూర్వకంగా ఉండాలని, మనం మంచి పనులు చేస్తే ప్రజలు కచ్చితంగా అభినందిస్తారని సూచించారు. ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా సమస్యలు తెలుసుకోవడం, ప్రజావినతులు వేగంగా పరిష్కరించడం అధికారుల ప్రథమ ప్రాధామ్యాలు కావాలన్నారు. బుధవారం సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని శాఖల కార్యదర్శులు, విభాగాధిపతులు, 26 జిల్లాలకు చెందిన కలెక్టర్లతో రెండో జిల్లా కలెక్టర్ల సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి.. గడిచిన 6 నెలల పాలనపైనా, భవిష్యత్ ప్రణాళికలపైనా చర్చించారు.

### మార్పు మొదలైంది.. వెలుగులు చూస్తున్నాం

ఆరు నెలల్లో మనమంతా రెండోసారి సమావేశమయ్యామని.. అయితే మొదటి సమావేశానికి రెండో సమావేశానికి స్పష్టమైన పురోగతి కనిపిస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. మొదటి సమావేశం నాటికి రాష్ట్రంలో చీకట్లు నెలకొనగా, అవి మెల్లిగా తొలగిపోయి రెండో సమావేశం నాటికి వెలుగు రావడం మొదలైందన్నారు. సాధారణ పరిస్థితులు నెలకొన్న రాష్ట్రాన్ని నడిపించడం సులభంగానే ఉంటుందని, విధ్వంస రాష్ట్రంలో పాలన సాగించాలంటే ఎన్నో సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. గత ప్రభుత్వం రూ.పది లక్షల కోట్లపైనే అప్పులు- బకాయిలు మిగిల్చి వెళ్లడమే కాదు, రెండేళ్లపాటు రాష్ట్రానికి వచ్చే నిధులను ముందుగానే వాడేసిందని ముఖ్యమంత్రి అన్నారు. ప్రభుత్వ యంత్రాంగానికి జీతాలు ఇవ్వలేని పరిస్థితులనుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించామని, సంక్షేమం-అభివృద్ధివైపు వడిగా అడుగులు వేస్తున్నామన్నారు. గత పాలకులు పోర్టులు, సెజ్‌లు కూడా కబ్జా చేశారని.. ఇలా అన్నింటినీ ఒకొక్కటిగా సరిదిద్దుతున్నామని.. ఇందులో జిల్లాల కలెక్టర్లు చురుకైన పాత్ర పోషించాలని చెప్పారు. పీ-4 పాలసీ, జీరో పావర్టీ, ఉద్యోగాలకల్పన, జనాభావృద్ధి, జలసంరక్షణ, వ్యవసాయంలో పెట్టుబడి నియంత్రణ -రైతులకు లాభాలు పెంచడం.. తదితర అంశాలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టాలని సూచించారు.

### కూకటి వేళ్లతో సహా తొలగించండి

గత ప్రభుత్వంలో భూ ఆక్రమాలు, లిక్కర్ మాఫియా, ఇసుక దోపిడీ, గంజాయి సాగు, డ్రగ్స్ సరఫరా, ఎర్రచందనం స్మగ్లింగ్, రేషన్ బియ్యం విదేశాలకు అక్రమ రవాణా.. ఇలా అన్ని మూలాల్లోకి మాఫియా వెళ్లిపోయిందని.., ఇప్పుడు వాటిని కూకటివేళ్లతో సహా తొలగించాల్సిన బాధ్యత జిల్లాల కలెక్టర్లపైనే ఉందని ముఖ్యమంత్రి అన్నారు. ఎక్కడా గత ప్రభుత్వ పాలనకు సంబంధించిన ఆనవాళ్లు కనిపించకూడదని, ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీసిన వారిని క్షమించొద్దని, విశ్వసనీయతను -నమ్మకాన్ని తిరిగి నిలబెట్టి రాష్ట్రానికి బ్రాండ్ ఇమేజ్ తీసుకురావాలని ముఖ్యమంత్రి మార్గదర్శనం చేశారు.

### నిరూపించుకునే అవకాశమిస్తున్నాం

పాలనలోనూ 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' రావాలని, ప్రభుత్వ నిర్ణయాలను వేగంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. జిల్లాల కలెక్టర్లు ఒకరితో ఒకరు పోటీ పడితేనే ఫలితాలు ఆశించినట్టుగా వస్తాయన్నారు. మిమ్మల్ని మీరు నిరూపించుకునేందుకు అందరికీ అవకాశం ఇస్తున్నానని ముఖ్యమంత్రి చెప్పారు. జిల్లాకు ఏడు నియోజకవర్గాలే ఉన్నందున పాలన సులభతరమేనని, మానవ వనరుల అభివృద్ధినుంచి శాంతి భద్రతల అమలు వరకు అన్నింటా సమర్థత చూపాలన్నారు. డబ్బులు లేవని అభివృద్ధి పనులు ఆపొద్దని, వినూత్నంగా ఆలోచించి ముందుకు సాగాలని, వచ్చే కలెక్టర్ల సమావేశం నాటికి పరిపూర్ణత రావాలన్నారు. పనిచేయని వాళ్లతో పనిచేయించాలని.. అవసరమైతే కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా కలెక్టర్లకు సూచించారు.

### మారిన పరిస్థితులతో భారీగా పెట్టుబడులు

అధికారంలోకి వచ్చేనాటికి రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితిపై ఏటు శ్వేతపత్రాలు విడుదల చేశామన్నారు. 20 పాలసీలు తెచ్చామని, ఇవన్నీచూసి రూ.4 లక్షల కోట్లవరకు పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని, 4 లక్షల ఉద్యోగావకాశాలు కలుగుతాయని సీఎం చంద్రబాబు వివరించారు. అమరావతి అభివృద్ధికి రూ.31 వేల కోట్లు సమకూర్చామని, పోలవరం ప్రాజెక్టును 2027నాటికి పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించడం ద్వారా గ్రామాల్లో తలపెట్టిన వివిధ అభివృద్ధి పనులను వచ్చే సంక్రాంతి నాటికి పూర్తయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు.

### పెంఛన్ల పంపిణీలో మనదే రికార్డు

దేశంలో మరే రాష్ట్రంలోనూ లేనంతగా 64 లక్షలమంది పేదలకు పింఛన్లు ఇస్తున్నామని, ఏటా 33 వేల కోట్లు ఇందుకోసం ఖర్చు చేస్తున్నట్టు సీఎం ప్రస్తావించారు. దీపం-2 కింద ఇప్పటికే 40 లక్షల సిలండర్లు పేద కుటుంబాలకు అందించామన్నారు. రాష్ట్రంలో 199 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామన్నారు. 43 వేల పాఠశాలల్లో కోటి 20 లక్షల మందితో నిర్వహించిన పేరెంట్స్ -టీచర్స్ మీటింగ్ విజయవంతమైందని, 16 వేలకుపైగా ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి త్వరలో మెగా డీఎస్సీ నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.

### రెవెన్యూ సదస్సులతో శాశ్వత పరిష్కారం

ప్రజల నుంచి మనకు వచ్చే వినతుల్లో అత్యధికంగా 60 శాతం భూసంబంధితమైనవే ఉంటున్నాయని, అందుకే భూ సమస్యలు పరిష్కరించేందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి.. ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ యాక్టు తెచ్చినట్టు సీఎం చంద్రబాబు వివరించారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని జిల్లాల కలెక్టర్లు రెవెన్యూ సదస్సులను నామమాత్రంగా కాకుండా, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలు పదేపదే అర్జీలు పట్టుకుని తిరిగే పరిస్థితి పోవాలని, బాధిత వర్గాలకు ఎలా న్యాయం చేయాలనేది అధికారులు ఆలోచించి పనిచేయాలని ముఖ్యమంత్రి అన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ప్రస్తుతం పని చేస్తున్న విధానంతో మార్పురాదని, తనకు వచ్చిన అర్జీని ఆర్డీవో తాసీల్దార్‌కు పంపితే సమస్య పరిష్కరించినట్టు కాదన్నారు. సంతృప్తికరమైన పరిష్కారం చూపితేనే ప్రజల నుంచి సానుకూలత వస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఎన్నిసార్లు తిరిగినా సమస్య పరిష్కారం కాకపోతే ప్రజల్లో వ్యతిరేకత మొదలవుతుందన్నారు.

### సంక్రాంతికల్లా రహదారుల మరమ్మతులు

ధాన్యం సేకరణ వేగంగా జరుగుతోందని, 48 గంటల్లో డబ్బులు జమ చేస్తున్నట్టు సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. ఐదేళ్లలో పాడైన రోడ్లన్నింటికీ మరమ్మతులు చేస్తున్నామని.. సంక్రాంతికల్లా గుంతలు పూడుస్తామని ముఖ్యమంత్రి అన్నారు. గూగుల్ సాయంతో విశాఖ ఏజెన్సీలో గంజాయి సాగును కనుగొన్నామని, సాయిల్ టెస్టింగ్, సాయిల్ హెల్త్‌వంటి వాటికీ టెక్నాలజీ సాయం తీసుకుంటామన్నారు.

### స్వర్ణాంధ్ర -2047 విజన్‌తో పాలన

స్వర్ణాంధ్ర విజన్ -2047ను ఈనెల 13న ఆవిష్కరిస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. రాష్ట్రం, జిల్లా, మండలం, పంచాయతీస్థాయిలో విజన్ రూపొందించామని.. దాని ఆధారంగా పాలన సాగాలన్నారు. 15 శాతం వృద్ధిరేటును లక్ష్యంగా పెట్టుకుని జిల్లాల కలెక్టర్లు ఫలితాలు రాబట్టాల్సి ఉంటుందన్నారు. రెండు రోజుల పాటు జరిగే సమావేశాలకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సహా, మంత్రులు హాజరయ్యారు.

## గూగుల్ ఎంవోయూ లోకేష్ కృషే

### సీఎం చంద్రబాబు ప్రశంస

అమరావతి (చైతన్యరథం): ప్రతి సంక్షోభంలోనూ అవకాశాలుంటాయని అన్నారు. సీఎం చంద్రబాబు. సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో మాట్లాడుతూ.. సంక్షోభంలో అవకాశాలు సృష్టించుకోవడమే నాయకత్వమన్నారు. ప్రజా చైతన్యమే ప్రజాస్వామ్యానికి శ్రీరామరక్షగా అభివర్ణించారు. "ప్రభుత్వ విధానాల చర్చకు కలెక్టర్ల సదస్సు ఉపయోగపడుతుంది. ప్రయత్నాలు చేసిన వెంటనే ఫలితాలు రావు. నిరంతరం ప్రయత్నిస్తుంటేనే ఫలితాలు వస్తాయి. విశాఖలో గూగుల్ కంపెనీ ఏర్పాటుకు ఎంవోయూ కుదిరింది. మంత్రి లోకేశ్ కృషి వల్లే ఇది సాధ్యమైంది. గూగుల్ ఎంవోయూ వల్ల విశాఖలో అధిక అభివృద్ధి జరుగుతుంది. ఇందుకు సంబంధించి బుధవారం గూగుల్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూ చేసుకుందన్నారు. రాష్ట్రంలోని యువతతో సహా అందరికీ డిసెంబర్ 11 ఎప్పటికీ గుర్తుండి పోతుందన్నారు. గూగుల్‌తో ఎంవోయూ ద్వారా విశాఖపట్నం రూపురేఖలు మారి, రాష్ట్రానికి గేమ్ ఛేంజర్ అవుతుందన్నారు. డేటా సెంటర్‌తోపాటు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, సీ కేబుల్ వంటివి వస్తే ప్రపంచం చూపు విశాఖవైపు ఉంటుందన్నారు.నాలెడ్జ్ సొసైటీగా రాష్ట్రాన్ని తీర్చి దిద్దాలి అనుకుంటున్నామని, ఆర్టీజీఎస్‌తో గూగుల్‌ని అనుసంధానం చేస్తున్నట్టు, ఇది ప్రభుత్వంలో పెద్ద మార్పు తీసుకువస్తుందన్నారు.

హార్డ్ వర్క్ ముఖ్యం కాదు.. స్మార్ట్ వర్క్ కావాలి. గతంలో కేంద్ర ప్రభుత్వ నిధులనూ దారి మళ్లించారు. నూతనంగా 20 విధానాలు తీసుకొచ్చాం. 20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కృషి చేస్తున్నాం. అమరావతి కోసం ఇప్పటికే రూ.31 వేల కోట్లు సేకరించాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు.

చైతన్యరథం

# ప్రతి సమస్యా పరిష్కరించాల్సిందే

- ఆర్థికేతర సమస్యలపై ఫోకస్ పెట్టండి
- వాటిని నిర్లక్ష్యం చేస్తే సహించను...
- ప్రజా ప్రతినిధులకూ ప్రాధాన్యతనివ్వండి
- వచ్చే కలెక్టర్ల సదస్సులో జీరో పెండెన్సీ ఉండాలి
- పరిష్కారంకాని సమస్యను అర్థవంతంగా చెప్పండి
- కలెక్టర్లకు సీఎం చంద్రబాబునాయుడు సూచన
- జూన్‌నుంచి నవంబరుకు 1.69 లక్షల ఫిర్యాదులు
- 1.39 లక్షలు పరిష్కరించామన్న అధికారులు



అమరావతి (చైతన్యరథం): పరిష్కార వేదిక ద్వారా స్వీకరించే ప్రతి సమస్యా పరిష్కరించాల్సిందేనని, ఆర్థికేతర సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించేవరకూ రాజీపడొద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్)పై కలెక్టర్ల సదస్సులో అధికారులిచ్చిన ప్రజెంటేషన్‌పై ముఖ్యమంత్రి స్పందిస్తూ యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. సమస్యలు పరిష్కరిస్తున్నా ప్రజాసంతృప్తి రాకపోతే.. ఎక్కడో సమన్వయలోపం ఉన్నట్టు గుర్తించి తగువిధంగా సమస్యలు పరిష్కరించాలన్నారు. ఆర్థికేతర సమస్యలు వందశాతం పరిష్కరించాలని గట్టిగా ఆదేశించారు. దీనిపైన తాను చాలా సీరియస్‌గా ఉన్నానంటూ.. కలెక్టర్లు కూడా సమస్యల పరిష్కారంపై ర్యాండమ్‌గా ప్రజాభిప్రాయం తీసుకోవాలని సూచించారు. కొన్ని సమస్యలను కొంతమంది మళ్లీమళ్లీ తీసుకొచ్చి వాటికోసం కార్యాలయాలవెంట తిరుగుతుంటారని, అలాంటి వాటిని గుర్తించి వాటిని పరిష్కరించగలమా? లేమా? అనేది చూసుకుని పౌరులకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలన్నారు. కోర్టు కేసులు కొన్ని ఇతరత్ర కారణాల వల్ల కొన్ని సమస్యలను పరిష్కరించలేని పరిస్థితులు ఎదురవుతాయని, అలాంటి వాటిని కూడా మానవీయ కోణంలో పరిశీలించి దాన్ని పరిష్కరించడానికి సాధ్యమైనంత వరకూ ప్రయత్నించాలని, అప్పటికీ సమస్య పరిష్కరించడం సాధ్యంకాకుంటే ఆ విషయం ఫిర్యాదుదారుడికి అర్థమయ్యే రీతిలో చెప్పాలని అన్నారు.

అలాగే పోర్టల్‌లో కూడా ఆ విషయం తెలియజేసి పారదర్శకంగా ఉండాలన్నారు. 'కోర్టు కేసుల్లో పేదవాడు బలవంతుడితో పోరాడలేకపోతున్నాడు. న్యాయం పేదవాడివైపు ఉందని మనకు అనిపిస్తే అలాంటివారికి అవసరమైతే న్యాయ సహాయం అందించే వీలుందేమో పరిశీలించాలి. మానవీయ కోణంలో సమస్యలను చూడాలి. సమస్యల పరిష్కారంలో క్వాలిటేటివ్ డిస్పోజల్ చాలా ముఖ్యం' అని చంద్రబాబు అధికార యంత్రాంగానికి సూచించారు.

## ప్రజా ప్రతినిధుల తెచ్చిన సమస్యలకు ప్రాధాన్యమివ్వాలి

తమది పొలిటికల్ గవర్నెన్స్ అని సీఎం స్పష్టం చేశారు. ప్రజలు ఎన్నో ఆకాంక్షలు, ఆశలతో తమను గెలిపించారని, ప్రజాప్రతిధులు ప్రజల సమస్యలు తీసుకొచ్చినప్పుడు వారిని గౌరవించి, సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రజలకు ప్రజాప్రతినిధుల పట్ల ఆకాంక్షలు ఎక్కువగా ఉంటాయని, వారి వద్దకు సమస్య తీసుకొచ్చినప్పుడు వాటిని అధికారులు పరిష్కరించకపోతే ఎలా? అన్నారు. చట్టం పరిధిలో, నిబంధనలకు లోబడి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

## ఆరు నెలల్లో 1.69 లక్షల ఫిర్యాదుల స్వీకరణ

గత ఆరు నెలల్లో ప్రజలనుంచి 1,69,200 అర్జీలు స్వీకరించామని సాధారణ పరిపాలన కార్యదర్శి ఎస్ సురేష్‌కుమార్ తెలిపారు. పీజీఆర్ఎస్‌పై కలెక్టర్ల సదస్సులో ఆయన ప్రజెంటేషన్ ఇచ్చారు. జూన్ 15నుంచి నవంబరు 30వరకు ప్రజల నుంచి ప్రభుత్వానికి మొత్తం 1.69 లక్షల ఫిర్యాదులు అందాయని, అందులో ఇప్పటికే 1.39 లక్షల ఫిర్యాదులు పరిష్కరించామని, 10వేల సమస్యలను మళ్లీ పరిష్కారం కొరకు రీ ఓపెన్ చేశామన్నారు. పది శాఖలనుంచి మొత్తం 76 రకాల సమస్యలు వస్తున్నాయని, అందులో రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలే అధికంగా ఉన్నాయన్నారు. ల్యాండ్ రికార్డులు, క్రైమ్, భూకబ్జాలు, సచివాలయ ఉద్యోగులపై ఫిర్యాదులు, ఇళ్ల స్థలాలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా ఉన్నాయని వివరించారు. జీరో పెండెన్సీ దిశగా సమస్యలను పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్లు అందరూ పని చేయాలని కోరారు.

# జిల్లాలిక పరుగులే!

- విజన్-2047 డాక్యుమెంట్‌ను ప్రస్తావించిన సీఎం
- వినూత్నంగా ప్రణాళికలు, వాటి అమలు
- కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి (చైతన్యరథం): విజన్ ఆంధ్రా-2047 డాక్యుమెంట్‌లో ప్రస్తావించిన "ప్రస్తుత ధరలవద్ద జిల్లాల స్థూల ఉత్పత్తి అంచనాలు"పై సీఎం చంద్రబాబు నాయుడు కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో దిశా నిర్దేశం చేశారు. 2022-23లో విశాఖ పట్నం జీడీపీఎస్ రూ.1,19,268 కోట్లుంటే.. 2028-29నాటికి రూ.2,64,781 కోట్లకు చేరాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా వివరించారు. దీనిపై పరిశ్రమలు, సేవారంగాల పాత్ర ఇతోధికంగా ఉండబోతుందన్నారు.

అలాగే, తిరుపతి, కృష్ణపట్నం, శ్రీసిటీ, నెల్లూరు, చెన్నై ట్రైసిటీ హబ్‌గా తిరుపతికి లాజిస్టిక్ అవకాశాలు ఉండటంవల్ల.. ఆ జిల్లా ప్రస్తుత జీడీపీఎస్ రూ.67,487 కోట్లు, 2028-29 నాటికి రూ.1,69,469 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేశారు. ఒకప్పుడు అనంత పురం, కర్నూలు, కడప చాలా వెనుక బడిన జిల్లాలుగా ఉండేవని, అవిప్పుడు బాగా అభివృద్ధి చెందాయని, ఇందుకు కారణం ఆయా జిల్లాలోని వాతావరణ పరిస్థితులనుబట్టి ఉద్యాన పంటలను ప్రోత్సహించడమేనన్నారు. ఒకప్పుడు తూర్పుగోదావరి జిల్లా ఎంతో అభివృద్ధి చెందిన జిల్లాగా ఉండేదని, అయితే అదిప్పుడు వెనుకబడిపోయింద న్నారు. అందుకు కారణం పరిశ్రమలు రాక పోవడం, సేవారంగం అభివృద్ధి చెందక పోవడం, సాంప్రదాయంగా వస్తున్న వరి, కొబ్బరి పంటలనే సాగుచేయడం, వినూత్న ఆర్థికవ్యవస్థలో నాలెడ్జ్‌ఎకానమీని ఉప యోగించుకోక పోవడమే ప్రధాన కారణం గా గుర్తించినట్టు చంద్రబాబు వివరించారు. ఇటువంటి పరిస్థితుల్లో విభిన్నంగా ఆలోచిస్తూ స్థానిక పరిస్థితులకు అను గుణంగా ఆయా జిల్లాల సమగ్రాభివృద్ధికై సంబంధిత జిల్లా కలెక్టర్లు చొరవ చూపా లని పిలుపునిచ్చారు. అందుకే సమావేశం లో ఇటువంటి అంశాలపై చర్చించడం జరుగుతోందని, విజన్ ఆంధ్రా-2047 డాక్యుమెంట్‌లో 50శాతం వృద్ధిరేటును లక్ష్యంగా నిర్దేశించుకోవడం జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తావించారు. ప్రస్తుతం 3వేల డాలర్లలోపే ఉన్న జీడీపీ ఎస్ 23సంవత్సరాల కాల వ్యవధిలో 15 రెట్లు అభివృద్ధి చెందాలి. అంటే తలసరి ఆదాయం 42వేల డాలర్లకు తీసుకువెళ్లా లనే లక్ష్యంతో విజన్ డాక్యుమెంట్ రూపొందించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ప్లానింగ్, ఎగ్జిక్యూషన్‌లో వినూత్నంగా ఆలోచించి ఫలితాలు సాధించాలని, తలసరి ఆదాయం పెరిగితేనే జీవన ప్రమాణాలు పెరుగుతాయని, అందుకనుగుణంగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని సీఎం చంద్రబాబు సూచించారు.

# నీటి బిందువుకు సర్కారు దోసిలి

- జల సంరక్షణకు సత్వర చర్యలు చేపట్టాలి
- భూగర్భ జలాల పెంపుపై దృష్టి సారించాలి
- కలెక్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం
- 2027 జూన్‌నాటికి పోలవరం పూర్తి చేస్తాం
- జలవనరుల ముఖ్య కార్యదర్శి సాయిప్రసాద్

అమరావతి (చైతన్య రథం): జిల్లాల్లో జల వనరుల సంరక్షణ చర్యలకు అధిక ప్రాధాన్యమివ్వాలని సీఎం చంద్రబాబు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. కలెక్టర్ల సదస్సులో జలవనరుల విభా గం ఇచ్చిన ప్రజెంటేషన్‌పై స్పందిస్తూ జలవనరులను సమర్ధ వంతంగా నిర్వహించడం ముఖ్యమన్నారు. దురదృష్టవశాత్తూ గత ఐదేళ్లు డ్యామ్‌లు, కాలువ నిర్వహణ, గేట్లు మరమ్మత్తులు పూర్తిగా వదిలేశారని, ప్రాజెక్టు గేటు కొట్టుకుపోతే తిరిగి అమ ర్చేందుకు కాంట్రాక్టర్లు కూడా ముందుకురాని దారుణమైన పరి స్థితులు నెలకొన్నాయన్నారు. అయితే ఈసారి మనం సమర్థ వంతంగా జలవనరులను ఉపయోగించుకున్నామన్నారు. నీరు వృధా కాకుండా దాదాపుగా అన్ని రిజర్వాయర్లను నీళ్లతో నింపు కోగలిగామన్నారు. కాల్వల మరమ్మతులు పర్యవేక్షించాలన్నారు. వచ్చే రెండు సీజన్లలో కనీసం 8మీటర్లలో భూగర్భ జలాలుం డేలా చూసుకోవాలన్నారు. నదుల అనుసంధానం క్లిష్టమైన లక్ష్యమని, దానికి రూ.లక్ష కోట్లు అవుతుందని, అయితే కేంద్రం సహకారంతో ఎలా ముందుకెళ్లాలనేది ఆలోచిస్తామన్నారు. కృష్ణా - గోదావరి అనుసంధానిస్తే రాయలసీమ సస్యశామలం అవుతుందన్నారు.

## 2027 జూన్‌నాటికి పోలవరం పూర్తి చేస్తాం

పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతం చేస్తున్నామని జల వనరుల ముఖ్య కార్యదర్శి జి సాయిప్రసాద్ తెలిపారు. ఈసారి వరుణుడు కరుణించాడని, అన్ని జలాశయాలు నింపుకోగలిగా మన్నారు. అయితే క్లౌడ్ బరస్ట్‌లు ఎక్కువగా సంభవిస్తున్నా యన్నారు. అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో క్లౌడ్ బరస్ట్‌లు జరగడంవల్ల జిల్లాలో అనూహ్యంగా వర్షాలు కురిశాయన్నారు. బుడమేరు ఎగువ ప్రాంతంలో కూడా అనూహ్యంగా ఇలా జరగడం వల్లే వరదలు సంభవించాయన్నారు. భవిష్యత్తులో ఈ క్లౌడ్ బరస్ట్‌లు ఎక్కువ జరిగే అవకాశాలున్నాయని, వాటిని ఎలా ఎదుర్కోవాలనే దానిపైన పని చేస్తున్నామన్నారు. జిల్లాల్లో కలెక్ట ర్లంతా నరేగా పనుల్లో చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. జిల్లాల్లో అదనంగా నీరు నిల్వ చేయడానికి అవకాశమున్న కొత్త ప్రాంతాలను అన్వేషించాలన్నారు. పులి చింతల డ్యామ్ నిండుగా ఉందని, ఈ డ్యామ్‌నుంచి వచ్చే జూన్ ఖరీఫ్ సీజన్‌కు నీళ్లు విడుదల చేస్తామన్నారు. వర్షాలు బాగా కురవడం వల్ల రాష్ట్రంలో భూగర్భ జలమట్టం పెరిగిందన్నారు.

## పౌర సరఫరాల శాఖ సమీక్షలో..

అత్యాధునిక సమాచార సాంకేతిక పరిజ్ఞానం అందుబాటు లోకి వచ్చిన నేపథ్యంలో ధాన్యం కొనుగోలు సొమ్మును 24 గంటల్లోపే రైతులకు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు విస్పష్టంగా ఆదేశించారు. గత ఐదేళ్లుగా పిడిఎస్ రైస్ రీ సైక్లింగ్ అవుతూ పెద్దఎత్తున స్మగ్లింగ్ జరుగు తుందన్నారు. ఈ అక్రమ వ్యవహారానికి వేదికగా కాకినాడ పోర్టు నిలిచిందని, ఇందులో ప్రత్యక్షంగా, పరోక్షంగా చాలా మంది భాగస్వామ్యులు ఉన్నారన్నారు. ఇటువంటి అక్రమ కార్య క్రమాలను నియంత్రించేందుకు అవసరమైతే పిడియాక్టు కూడా వినియోగించాలని సీఎం చంద్రబాబు సూచించారు. స్మగ్లింగ్ నియంత్రణ బాధ్యత జిల్లా కలెక్టర్లు మరియు ఎస్పీలపై ఉందని చంద్రబాబు అన్నారు. పిడిఎస్ రైస్‌ను ప్రజలు తినడానికి ఇష్టపడని పక్షంలో.. వారు ఇష్టపడే రకాన్ని రైతులు సాగు చేసేలా.. అందుకు అనుగుణంగా వ్యవసాయ శాఖ తగు చర్యలు తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు.

చైతన్యరథం

యుఎస్ పర్యటనలో గూగుల్ ఉన్నతస్థాయి ప్రతినిధులతో జరిపిన చర్చల ఫలాలు అందుతుంటే.. ఆనందమేస్తోంది. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక పెట్టుబడిదారుల్లో నమ్మకం పెరిగిందనడానికి.. ఇటీవలి పరిణామాలు కోకొల్లలు. కొత్త ప్రభుత్వం ఏర్పాటైన కొద్దినెలలకే ఆర్సెలర్స్ మిట్టల్, నిప్పన్ స్టీల్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా గ్రూప్, భారత్ ఫోర్జ్‌సహా పలు భారీపరిశ్రమలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయని ప్రకటించడానికి గర్వంగా ఉంది.

- ఐటీ మంత్రి నారా లోకేష్

# థాంక్యూ.. గూగుల్!

- విశాఖలో వ్యూహాత్మక పెట్టుబడులకు ఏపీతో ఒప్పందం
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సమక్షంలో ఎంఓయూ
- ఉమ్మడి ఏపీ మాదిరిగా పెద్దఎత్తున ఐటి అభివృద్ధి: గూగుల్ ప్రకటన
















అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో పటిష్ఠ సాంకేతిక పర్యావరణ వ్యవస్థ నెలకొల్పి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా గూగుల్ గ్లోబల్ సంస్థ వ్యూహాత్మక పెట్టుబడులు పెట్టేందుకు ఏపీ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకుంది. ఈమేరకు అమరావతిలో జరిగిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబునాయుడు, రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ సమక్షంలో గూగుల్, ఏపీ ప్రభుత్వ ఉన్నతాధికారులు ఎంఓయుపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా భారతదేశ ఐటి రంగంలో విప్లవాత్మక మార్పులు రానున్నాయని సీఎం చంద్రబాబు అన్నారు. ఎంఓయు సందర్భంగా అమరావతికి విచ్చేసిన గూగుల్ ప్రతినిధి బృందానికి గూగుల్ గ్లోబల్ నెట్‌వర్కింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వైస్ ప్రెసిడెంట్ బికాష్ కోలే నాయకత్వం వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్‌కుమార్, ఇండస్ట్రీస్ అండ్ ఇన్వెస్టిమెంట్స్ కార్యదర్శి యువరాజ్ ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... రాష్ట్రంలో గూగుల్ ప్రతిపాదిత పెట్టుబడులను స్వాగతించారు. ఒప్పందం ద్వారా రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు పటిష్టమైన ఎకో సిస్టమ్ ఏర్పాటవుతుందన్నారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... తన యుఎస్ఏ పర్యటనలో గూగుల్ ఉన్నతస్థాయి ప్రతినిధులతో జరిగిన చర్చలు ఫలవంతం కావడంపై ఆనందం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక పెట్టుబడిదారుల్లో నమ్మకం పెరిగిందన్నారు. కొత్తప్రభుత్వం ఏర్పాటైన కొద్దినెలలకే ఆర్సెలర్స్ మిట్టల్, నిప్పన్ స్టీల్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా గ్రూప్, భారత్ ఫోర్జ్‌సహా పలు భారీపరిశ్రమలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయని నారా లోకేష్ సంతోషంగా ప్రకటించారు. గూగుల్ గ్లోబల్ నెట్‌వర్కింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వైస్ ప్రెసిడెంట్ బికాష్ కోలే నేతృత్వంలోని ప్రతినిధి బృందం విశాఖపట్నం కోసం ప్రతిపాదించిన వ్యూహాత్మక పెట్టుబడుల ప్రణాళికలను ముఖ్యమంత్రికి వివరించింది. ఈనెల 5న గూగుల్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య వివిధ ఏఐ ఇనిషియేటివ్‌లలో సహకారానికి ఎంఓయూపై సంతకం చేశామని, మలివిడతగా తమ బృందం భారతదేశంలో గూగుల్ కార్యకలాపాలు, దాని భవిష్యత్తు ప్రణాళికలపై ఒప్పందానికి ఏపీకి వచ్చినట్టు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ తమకు కీలక భాగస్వామ్య రాష్ట్రమని బికాష్ కోలే అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో పెద్దఎత్తున ఐటీ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా గణనీయమైన ఆర్థిక, సామాజికాభివృద్ధి సాధించారని, అదేవిధంగా ఇప్పుడు ఏపిలో ఐటి పరిశ్రమ అభివృద్ధి సాధించగలదన్న నమ్మకాన్ని వ్యక్తంచేశారు.








చైతన్యరథం

# కూటమి ప్రభుత్వం ఆరు నెలల విజయాలపై

# చర్చకు వచ్చే దమ్ముందా?

- నీ తొత్తు సజ్జలను పంపిస్తావా.. నువ్వే వస్తావా?
- జగన్‌రెడ్డికి టీడీపీ నేతలు జనార్దన్, వర్ల, గురజాల సవాల్
- ఐదేళ్లలో రాష్ట్రాన్ని లూటీ చేసి వ్యవస్థలను భ్రష్టుపట్టించావు
- నీ కుంభకోణాలు బయటపడ్డాయనే దుష్ప్రచారం చేయిస్తున్నావు
- చంద్రబాబు, నీకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది
- ఆరు నెలల్లోనే కూటమి ప్రభుత్వం 400 మంచి పనులు చేసింది
- ఇది మంచి ప్రభుత్వమని ప్రజలు మెచ్చుకుంటున్నారు





మంగళగిరి(చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఆరు నెలల్లో సాధించిన విజయా లపై దమ్ముంటే చర్చకు రావాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, సీని యర్ నేత, మాజీ ఎమ్మెల్సీ టీ.డి.జనార్దన్, పార్టీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి సవాల్ విసిరారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం మీడియా సమా వేశంలో ఆరు నెలల్లో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను వివరిస్తూ జగన్‌రెడ్డి పాలనలో సాగించిన అరాచకాలు, ప్రభుత్వంపై చేస్తున్న అబద్ధపు ప్రచారాలపై ధ్వజమెత్తా రు. ముందుగా టీ.డి.జనార్దన్ మాట్లాడుతూ ప్రజలు కోరి తెచ్చుకుని ప్రభుత్వం కూటమి ప్రభుత్వం..ఇది మంచి ప్రభుత్వమని సగర్వంగా మెచ్చుకుంటున్నారు.. జగన్ ఏనాడైనా రాష్ట్రంలో సమస్యలపై సమీక్షలు నిర్వహించారా? అని ప్రశ్నించారు. చంద్రబాబు ఎప్పు డూ సమీక్షలు నిర్వహిస్తుంటారు..అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజలకు దగ్గరగా ఉండాలన్నదే చంద్రబాబు విధానం, నినాదమని తెలిపారు. 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉంటే 2019 నుంచి 2024 వరకు వైసీపీ పాలనలో ప్రజలు కష్టాలు అనుభవించారు. వైసీపీ ప్రజలను నమ్మించి మోసం చేసింది..2019-24 కాలంలో ప్రజలు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు కోల్పోయారని మండిపడ్డారు. ఆ భయంకర పరిస్థితులను భరించలేక ప్రజలు తిరుగుబాటు చేసి వైసీపీ ని ఓడించారు..వైసీపీ పాలనలో ప్రజలు తమ ఆస్తులకు, మాన ప్రాణాలకు రక్షణ లేకుండా బతికారని ధ్వజమెత్తారు. ఆస్తుల విషయంలో బహిరంగంగా ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తీసుకొచ్చారు.. వారికి అనుకూలమైన వ్యక్తులను పెట్టి ప్రజల ఆస్తులను లూటీ చేశారు. ప్రభుత్వమే ఇలాంటి చర్యలకు పాల్పడితే ఇక ఎవరితో చెప్పుకోవాలి? వైసీపీ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని నమ్మి మరలా చంద్రబాబుకే పట్టం కట్టారన్నారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌తో వచ్చిన ఆదాయం మీదనే ఆధారపడి తెలంగాణ అభివృద్ధి, సంక్షేమానికి ఖర్చు పెడుతున్నారు..అటువంటి హైదరాబాద్‌ను అభివృద్ధి చేసిం ది చంద్రబాబు. గత ఐదేళ్ల పాలనలో వైసీపీ దాష్టీకానికి భయపడి పరిశ్రమలు వెనక్కి వెళ్లిపోయాయి..ఉపాధి లేక నిరుద్యోగులు బజారున పడ్డారు.. వైసీపీ ఎన్నికలకు ముందు ప్రతి సంవత్సరం డీఎస్సీ ఇస్తానని చెప్పి ఇవ్వకుండా యువతను మోసం చేశారు. జగన్ పాలనలో భద్రత లేని రోజులే ఎక్కువగా ఉన్నాయి. చంద్రబాబు పాలనకు, జగన్ పాలన కు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి కూటమి ప్రభుత్వం నడుం బిగించింది. రూ.4.65 లక్షల కోట్ల విలువైన పెట్టుబడుల కోసం ఎంఓయూలు జరిగాయి. ప్రజలు ఈ ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ ఇది మంచి ప్రభుత్వమని మెచ్చుకుంటున్నారని వ్యాఖ్యానించారు.

## కుంభకోణాల నుంచి మరల్చడానికే జగన్‌రెడ్డి అబద్ధాలు

**- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య**

టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి కూటమి ప్రభుత్వంగా మారి అధికారంలోకి వచ్చి నేటికి ఆరు నెలలు గడిచింది. జూన్ 12న చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకా రం చేశారు. నాటి నుంచి ఈ రాష్ట్రానికి దశ తిరిగింది. వైసీపీ ప్రభుత్వానికి, చంద్రబాబు ప్రభుత్వానికి ఏనుగుకు దోమకు ఉన్నంత తేడా ఉంది. జగన్ మోసపు పరిపాలన బాగుందా? కూటమి ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వం బాగుందా అని ప్రజలే గ్రహించాలి. వైసీపీ ప్రభుత్వం నవరత్నాలని చెప్పి ప్రజలను మోసం చేసింది. వైసీపీ ప్రభుత్వం పింఛన్ 250 మాత్రమే పెంచి తన అసమర్థ పాల నను చాటుకుంది. చంద్రబాబు వెయ్యి పెంచి సమర్థతను చాటుకున్నారు. ఈ వ్యవహారం 6 నెలలుగా కొనసాగుతోంది. 30 వేల కోట్ల చొప్పున రూ.1.60 లక్షల కోట్లు పింఛన్ రూపేణ ప్రజలకు ఇవ్వడానికి కూటమి ప్రభుత్వం సిద్ధపడింది. కూటమి ప్రభుత్వం పేదల పక్షపాత ప్రభుత్వం. జగన్ పేదవాడికి అన్నం పెట్టారా? చంద్రబాబు 189 అన్న క్యాంటీన్లను పెట్టి పేదల ఆకలి బాధ తీర్చారు. దీపం -2 పథకం కింద మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుంది. జగన్ పాలనలో రోడ్ల మరమ్మతులు చేయించకుండా ఎంతో మంది ప్రాణాలు తీశారు. గర్భిణులు అతుకుల గతుకుల రోడ్లపై ప్రయాణం చేస్తే రోడ్లపైనే కాన్పు కాగలదని షర్మిలనే స్వయంగా కామెంట్ చేసింది. కూటమి వచ్చాక రూ.860 కోట్లతో రోడ్ల మరమ్మతులు చేయిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుకను అంది స్తుం డడంతో విజయవాడ బెంజ్ సర్కిల్ వద్ద కళకళలాడుతోంది. ప్రజల బాగోగులు విస్మరించిన వ్యక్తి జగన్. కూటమి ప్రభుత్వం ప్రజారంజకంగా పరిపాలన సాగిస్తోం ది. జగన్ తన ప్రభుత్వ హయాంలో వాలంటీర్లను పెట్టి వారి జీవితాలను నాశనం చేశారు. నరకాసుర రాక్షస పాలన జగన్‌ది. చంద్రబాబు భూకబ్జాదారులను రక్షిం చడానికి ల్యాండ్ టైట్లింగ్ యాక్టును రద్దు చేసి ఊరట కల్పించారు. డ్వాక్రా మహి ళలకు వడ్డీలేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచారు. తుఫాన్ సమయంలో బూటుకు కూడా మట్టి అంటకుండా పర్యటించిన వ్యక్తి జగన్. అన్ని ప్రాంతాలను సమ దృష్టితో చూడాలన్నదే చంద్రబాబు ఉద్దేశం. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమానికి బడ్జెట్‌లో అధిక మొత్తంలో నిధులు కేటాయించారు. జగన్ తన కుంభకోణాల నుంచి దృష్టిని మరల్చడానికి చేయని ప్రయత్నం లేదు. తన చెల్లెలిపై కూడా కేసులు పెట్టిన ఘనత జగన్‌ది. శ్లేష్మంలో పడ్డ ఈగలా జగన్ కొట్టు మిట్టాడు తున్నాడు. నారాసుర రక్త చరిత్ర అని చంద్రబాబుపై బాబాయి హత్య కేసు నెట్టడానికి ప్రయత్నించారు. బాబాయినే హత్య చేయించే ధైర్యం ఎవరికీ లేదు ఒక్క జగన్‌కు తప్ప. రాష్ట్ర ఖజానా దివాలా తీసినా..ఆరునెలల్లోనే 400కు పైగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేసిన ఘనత చంద్రబాబుకు దక్కుతుంది. జగన్ అతి మంచి తనం వల్ల అధికారం పోయిందనడం అతిశయోక్తి కాక మరేమిటి? అని వ్యం గ్యాస్త్రాలు విసిరారు.

- (మిగతా వివరాలు 6లో)

## ఆరు నెలలో కూటమి ప్రభుత్వం టాప్ 20 విజయాలు

1. చంద్రబాబు ప్రభుత్వం పింఛన్‌ను ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు 1వ తేదీనే ఇళ్ల దగ్గరే ఇవ్వడం జరుగుతోంది. ఏడాదికి రూ.33 వేల కోట్లు, ఐదేళ్లలో రూ.1.60 లక్షల కోట్లు పింఛన్‌లకు ఖర్చు చేస్తోంది. ఇది దేశంలోనే రికార్డ్. గత జగన్ ప్రభుత్వం మొదటి నాలుగు నెలల్లో పింఛన్‌ను రూ.250 పెంచడం తప్ప మరే ఇతర నవరత్న హామీలను అమలు చేయలేదు.
2. 198 అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించి పేదల ఆకలి తీర్చుతోంది.
3. దీపం-2 కింద ఇప్పటికే 80 లక్షలకు పైగా ఉచిత గ్యాస్ సిలిండర్ల కోసం బుక్ చేసుకున్నారు.
4. రూ.861 కోట్లతో రోడ్ల మరమ్మతులు ప్రారంభించారు. సంక్రాంతిలోగా రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు.
5. ఉచిత ఇసుక సరఫరా వల్ల పేదలపై ఆర్థిక భారం పడకుండా చూశారు. 125 వృత్తులు, వ్యాపారాలకు ప్రయోజనం జరిగింది.
6. తక్కువ ధరకే నాణ్యమైన మద్యం సరఫరా..మద్యం మాఫియా ఆట కట్
7. ప్రజారాజధాని అమరావతికి రూ.15 వేల కోట్లు, పోలవరానికి రూ.12 వేల కోట్లు కేంద్రం నుంచి నిధులు సాధించుకున్నారు.
8. రూ.4,500 కోట్లతో 13 వేల పంచాయతీల్లో 30 వేల పనులు జరుగుతు న్నాయి. సంక్రాంతి నాటికి పూర్తి చేయనున్నారు.
9. డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ నియామకాలు, 6100 పోలీసు ఉద్యోగ నియామకాలకు చర్యలు చేపట్టారు.
10. 50కి పైగా జాతీయ,అంతర్జాతీయ పరిశ్రమల రాకతో రూ.4.60లక్షలకు పైగా పెట్టుబడు లు సాధించారు. తద్వారా 5లక్షల మందికి ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు రానున్నాయి.
11. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేసి భూబకాసురుల నుంచి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించేందుకు ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్‌కు రూపకల్పన చేశారు.
12. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచారు. విపత్తు సాయం హెక్టారుకు రూ.10 వేల నుంచి రూ.25 వేలకు పెంచారు. 48 గంటల్లోనే ధాన్యం సేకరణ నిధులు రైతు ఖాతాల్లో జమ చేస్తున్నారు.
13. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం.ఐదుగురు మంత్రులతో కమిటీ ఏర్పాటు చేశారు. నియంత్రణకు 'ఈగల్' టీమ్ ఏర్పాటు అయింది.
14. కర్నూలులో హైకోర్టు బెంచ్ స్థాపనకు అసెంబ్లీ తీర్మానం...కర్నూలు జిల్లా ఓర్వకల్లు, కడప జిల్లా కొప్పర్తి పారిశ్రామికవాడల్లో రూ.25 వేల కోట్లు పెట్టుబడులు, 75 వేల మందికి ఉపాధి కల్పనకు కేంద్రం నుంచి సాధించింది.
15. విశాఖ రైల్వే జోన్‌కు 52 ఎకరాలు పూర్తి హక్కులతో కేటాయించారు. విశాఖ ఉక్కు పరిరక్షణకు చర్యలు తీసుకుంది. విశాఖలో టీసీఎస్ డేటా సెంటర్ ద్వారా 10 వేల ఉద్యోగాలు రానున్నాయి.
16. రాయలసీమ, ఉత్తరాంధ్రతో పాటు ప్రకాశం జిల్లాకు కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ సాధించింది.
17. బీసీ సంక్షేమానికి రూ.39 వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు.
18. ఎస్సీ సంక్షేమానికి రూ.18 వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు.
19. ఎస్టీ సంక్షేమానికి రూ.7.5 వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు.
20. మైనారిటీ సంక్షేమానికి రూ.4 వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు.

చైతన్యరథం

# వైసీపీ ఐదేళ్ల భూకబ్జాలపై చర్యలు తీసుకోండి



◆ ప్రజావినతుల కార్యక్రమంలో బాధితుల ఫిర్యాదు

◆ అర్జీలు స్వీకరించిన ప్రతిభా భారతి, గల్లా మాధవి

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ జాతీయ ఉపాధ్యక్షురాలు కావలి ప్రతిభా భారతి, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజా వినతుల కార్యక్రమం లో అర్జీలు స్వీకరించారు. ఐదేళ్ల వైసీపీ హయాంలో భూ కబ్జాలపైనే ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయి. విచారించి తమకు న్యాయం చేయాలని బాధితులు వేడుకున్నారు.

– తన పొలాన్ని కబ్జా చేసి తనపై దాడి చేస్తూ చంపేందుకు చూస్తున్న కబ్జాదారులు,వారికి కొమ్ము కాస్తున్న అధికారులపై చర్యలుతీసుకుని తనభూమిని విడిపించి న్యాయంచేయాలని బాపట్లజిల్లా చుండూరు కు చెందిన సిడెపూడి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు.

– ఎస్సీ, ఎస్టీలమైన తమకు గతంలో ప్రభుత్వం ఇళ్ల స్థలాలను మంజూరుచేయగా 2019లో రద్దు చేశారని..తమకు మళ్లీ ఇళ్ల స్థలాలను కేటాయించి ఇవ్వాలని పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం గుత్తికొండ గ్రామానికి చెందిన పలువురు విజ్ఞప్తి చేశారు.

– సంతమాగలూరు మండలంలోని తమ స్వగ్రామం ఫతేపురంలో తమకు 1.56 సెంట్ల భూమి ఉందని.. ఆ భూమిని సర్వే చేయమని ఎన్నిసార్లు అర్జీ పెట్టుకున్నా సర్వేయర్లు పట్టించు కోవడం లేదని గుంటూరులో నివాసం ఉంటున్న యాగాల కోటేశ్వరరావు ఫిర్యాదు చేశారు. తమ భూమిని సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని వినతిపత్రం ఇచ్చారు.

– తమ భూమిని అక్బరాబాద్ అనేవ్యక్తి గతం లో కబ్జా చేశాడని..దానిపై ఎవరిని న్యాయం అడి గినా నాథు పట్టించుకోలేదని నెల్లూరు జిల్లా అను మ సముద్రం మండలం చిరమన గ్రామానికి చెందిన చల్లకొలుచు మాలకొండయ్య ఫిర్యాదు చేశాడు. తన భూమి ని విడిపించి న్యాయం చేయాలని కోరారు.

– గతంలో రేపల్లె మండలం రాజుకాలువ గ్రామంలో తన తండ్రికి గతంలో ప్రభు త్వం ఇచ్చిన భూమిపై తమకు హక్కులు కల్పించాలని అధికారులు చుట్టూ తిరిగినా పట్టించుకోవడంలేదని కృష్ణా జిల్లా గుడివాడ మండలం మందపాడుకు చెందిన కర్ర యోహాన్ వాపోయారు. ఇప్పటికీ తమ తండ్రి పేరే ఆన్‌లైన్‌లో ఉండగా అధికారులు మాత్రం మీకు ఇక్కడ భూమి లేదని మాతో అబద్ధాలు చెబుతున్నారని వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు.

– నంద్యాల మండలం కొత్తపల్లిలో తన భర్త పేరు మీద ఉన్న భూమిలో ఒక ఎకరా అమ్ముకుని తన కూతురికి పెళ్లి చేసుకోగా ఆ పొలంలో భాగం ఉందంటూ తన భర్త చిన్నాన్న కొడుకు, తన భర్త చెల్లెలు తమపై దాడి చేసి ఇంటికి తాళం వేశారని నంద్యాల టౌన్‌లోని ఉప్పరిపేటకు చెందిన పసుపులేటి లక్ష్మీదేవి వాపోయింది. వారికి సంబంధం లేకపోయినా కోర్టుకు వెళ్లారని.. సమస్య కోర్టులో ఉన్నా కూడా తమను బెదిరి స్తున్నా రని ఆవేదన వ్యక్తం చేసింది. వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.







## చంద్రబాబు కృషితోనే శంషాబాద్ విమానాశ్రయం

- 2026 జూన్‌కి 'భోగాపురం' పూర్తి
- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

హైదరాబాద్ (చైతన్యరథం): శంషాబాద్ విమానాశ్రయం వెనుక అప్పుడు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు కృషి ఎంతో ఉందని కేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. విమానాశ్రయానికి అప్పట్లో 5 వేల ఎకరాల భూసేకరణ అంటే సామాన్యమైన విషయం కాదని చెప్పారు. శంషాబాద్ నోవాటెల్ హోటల్‌లో బుధవారం ఎయిర్‌పోర్ట్ ప్రిడిక్టివ్ ఆపరేషన్ సెంటర్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టుల కాన్సెప్ట్ వెనుక అప్పటి సీఎం చంద్రబాబు ఉన్నారన్నారు. దేశంలో ఐటీ విప్లవం వెనక ఆయన కృషి ఉందని చెప్పారు. ఇప్పటికీ దేశాభివృద్ధికి ఐటీ చోదకశక్తి అని చంద్రబాబు నమ్ముతారని వ్యాఖ్యానించారు. విమానాశ్రయాల నిర్వహణలో అత్యున్నత సాంకేతికతను వాడుతూ సరికొత్త సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. దేశంలోని 24 విమానాశ్రయాల్లో డిజి యాత్ర టెక్నాలజీ వాడుతున్నాం. డేటా అనలటిక్స్ వాడి మరింత మెరుగ్గా సేవలు అందిస్తాం. విమానాశ్రయం అంటే కేవలం రవాణా సౌకర్యం కాదు. అది ఉపాధి మార్గం.. సాంస్కృతిక కేంద్రం కూడా. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో విమానయాన మంత్రిత్వ శాఖ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రపంచం అంతా భారతదేశం వైపు చూస్తోంది. వరంగల్, భోగాపురం ఎయిర్‌పోర్టులను త్వరితగతిన పూర్తి చేయాల్సి ఉంది. భోగాపురం విమానాశ్రయం 2026 జూన్ కల్లా పూర్తవుతుంది. మరో ఐదేళ్లలో 50 విమానాశ్రయాలు పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఎయిర్ పోర్ట్ ప్రిడిక్టివ్ ఆపరేషన్ సెంటర్ ప్రారంభించడం ఒక మైలు రాయి అని రామ్మోహన్ నాయుడు అన్నారు.

(5వ పేజీ తరువాయి)

## జగన్ అబద్ధాల ప్రచారం... వాస్తవాలు ఇవే

– వివేకా హత్య జరిగితే నారాసుర రక్తచరిత్ర అని జగన్ అబద్ధాలు ప్రచారం చేయించారు..అయితే ఇది జగనాసుర రక్తచరిత్ర అని సీబీఐ చార్జిషీట్ వెల్లడించింది.

– వివేకా గుండెపోటుతో మరణించాడని సాక్షి స్క్రోలింగ్స్ ఇచ్చింది..గొడ్డలి వేటుతో నరికి చంపారు అని దస్తగిరి వాంగ్మూలంలో వివరించారు.

– చంద్రబాబు ఇంట్లో శ్రీవారి పింక్ డైమండ్ ఉందని విజయసాయిరెడ్డి దుష్ప్రచారం చేయించాడు. అసలు టీటీడీలో పింక్ డైమండ్ అనేదే రికార్డుల్లో లేదని మాజీ ఈవో ధర్మారెడ్డి తెలిపారు.

– 39 మందిలో 35 మంది కమ్మ డీఎస్పీలకు ప్రమోషన్ ఇచ్చారని జగన్ దుష్ప్రచారం చేయించారు..అయితే ప్రమోషన్ పొందిన కమ్మ డీఎస్పీలు ముగ్గురే అని ఆ పార్టీ నేత మాజీ మంత్రి గౌతంరెడ్డి వెల్లడించారు.

– చంద్రబాబు ప్రభుత్వం 31 మందిని హత్య చేసిందని దుష్ప్రచారం చేశారు.. అయితే హత్యకు గురైన వారి పేర్లు ఇవ్వమంటే నేటికీ ఇవ్వకుండా చేతులెత్తేశారు.

– అమరావతి మునిగిపోయిందని వైసీపీ నేతలు ప్రచారం చేశారు..హైదరాబాద్, చెన్నై వంటి మహా నగరాలు మునిగాయి గాని అమరావతి మునగలేదు. వైసీపీ దుష్ప్రచారమని తేలింది.

– కోడికత్తితో జగన్ హత్యకు కుట్ర చేశారని వైసీపీ నేతలు మాట్లాడా రు.. సానుభూతి కోసం జగన్ ఆడిన డ్రామా అని కోడి కత్తి శ్రీను బెయిలు ఉదంతం రుజు వు చేసింది.

– పట్టిసీమ వట్టిసీమ అని ప్రచారం చేశారు..అయితే అదే పట్టిసీమ ద్వారా రూ.50 వేల కోట్లు పంట దిగుబడులు వచ్చాయి.

– వివేకా హత్య జరిగితే అందులో సంబంధం లేదని..అవినాష్‌రెడ్డి పిల్లోడు అని జగన్ సమర్థించారు. అవినాష్ పిల్లోడు వివేకా రక్తపు మడుగు ఎలా చెరిపించాడు? సీఐ శంకరయ్యను ఎలా మేనేజ్ చేశాడు?

– అతి మంచితనం వల్లే ఓడిపోయాను అని జగన్ అంటున్నాడు.. అతి దోపిడీ, నేరాలు, ఘోరాల వల్లే ప్రజలు జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చేశారని స్పష్టమైంది.

# ఆరు నెలల్లో 400 మంచి పనులు

**- జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి**



తెలుగుదేశం హామీల అమలులో విఫలమైందని జగన్‌రెడ్డి అబద్ధాలు ఆడుతున్నా డు. వైసీపీపై నిందలు వేస్తున్నారని పదే పదే మాట్లాడడం శుద్ధ అబద్ధం. ప్రతిపక్ష నేతగా జగన్ ఫెయిల్ అయ్యాడు గానీ టీడీపీ ప్రభుత్వం ఫెయిల్ కాలేదు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడే నాటికి రూ.10 లక్షల కోట్ల అప్పు ఉంది. తక్షణం చెల్లించాల్సిన బకాయిలు లక్షకోట్లు ఉంది. జగన్ ఖజానాను దివాలా తీయించాడు. అయినా 6 నెలల్లోనే చంద్రబాబు 400 మంచి పనులతో రాష్ట్రాన్ని గాడిలో పెట్టాడు. ఏ రాష్ట్రంలో కూడా మొదటి ఆరు నెలల్లోనే ఇన్ని పనులు చేసిన ప్రభుత్వం లేదు. చంద్రబాబు అనుభవం వల్లనే ఇది సాధ్యమైంది. ప్రతిపక్ష నేతగా వైఫల్యం చెందింది జగన్‌రెడ్డే. మళ్లీ హామీలు అమలు చేయలేదని తమపై బురద జల్లడం విడ్డూరంగా ఉంది. జగన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు మొదటి ఆరు నెలల్లో ఆయన కేవలం మూడు పనులు మాత్రమే చేశాడు. జగన్‌రెడ్డి పింఛన్ రూ.3 వేలు చేస్తానంటూ తొలి ఏడాది రూ.250 మాత్రమే పెంచి వృద్ధులను మోసం చేశాడు. ఆటో డ్రైవర్లకు రూ.10 వేలు ఇచ్చి మరో వైపు మద్యం రేట్లు పెంచి నాన్న బుడ్డీ పేరుతో లక్షలు కొట్టేశాడు. అర్హులైన లబ్దిదారుల్లో కోత పెట్టి రైతు భరోసా ఇవ్వడం తప్ప మిగిలిన నవరత్న పథకాల హామీలు ఏవీ అమలు చేయలేదు. జగన్ అధికారం చేపట్టే నాటికి వడ్డించిన విస్తరిలా చంద్రబాబు అన్ని ఏర్పాట్లు చేశారు. అయినా ఆరు నెలల్లో నవరత్నాల హామీలను జగన్ అమలు చేయలేకపోయాడు. దీనిపై దమ్ముంటే చర్చకు నీ తొత్తు సజ్జల రామకృ ష్ణారెడ్డిని పంపిస్తారా? లేక జగనే వస్తాడా? చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. నీ మేనిఫెస్టోలోని 90 శాతం అమలు పర్చలేదు. ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని మాట్లా డుతావు? మీరు చేసిన కుంభకోణాల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికే ఈ ఆరోప ణలు చేస్తున్నారు. జగన్‌రెడ్డి నోరు తెరిస్తే మాట్లాడేవన్నీ అబద్ధాలే అని ప్రజలు అర్థం చేసుకోవాలి. కుల, మత, ప్రాంతీయ చిచ్చు పెట్టి ఈరోజు తన దోపిడీ నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి ఇటువంటి దుర్మార్గాలకు తెర లేపుతున్నారు. ప్రజలు అప్రమ త్తంగా ఉండాలి. గతంలో రత్నాంచల్ ఎక్స్‌ప్రెస్‌ను దహనం చేయించారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాయలసీమకు చేసిందేమీ లేదు. ఐదేళ్లలో నీటి ప్రాజెక్టు లకు ఇచ్చింది రూ.3 వేల కోట్లే. చంద్రబాబు రాయలసీమ ప్రాజెక్టులకు ఖర్చు పెట్టిం ది రూ.12 వేల కోట్లు. అన్ని ప్రాంతాలను సమ దృష్టితో అభివృద్ధి చేయడమే చంద్ర బాబు లక్ష్యం అయితే జగన్ అన్ని ప్రాంతాలను ముంచి అఘాతంలోకి నెట్టాడని ధ్వజమెత్తారు.

# రాళ్లు, రప్పల్లోనే భవిష్యత్‌ను చూపిన దార్శనికుడు చంద్రబాబు

- ఆయన విజన్ ఫలితమే నేటి సైబరాబాద్
- ఆయన నేతృత్వంలో పనిచేయడం మన అదృష్టం
- ప్రజల మేలు కోసం, రాష్ట్రం బాగు కోసం సమష్టిగా పని చేద్దాం
- పాలసీలు ఎంత మంచివైనా అమలు చేసే బాధ్యత మీపైనే ఉంది
- గత పాలకులు వ్యవస్థలను నాశనం చేశారు
- గత ప్రభుత్వ హయాంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల తీరు బాధాకరం
- క్షేత్ర స్థాయిలో తప్పులను నియంత్రించే బాధ్యత కార్యనిర్వాహక వర్గానిదే
- జిల్లా కలెక్టర్ల సదస్సులో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



అమరావతి (చైతన్యరథం): గత ఐదేళ్లలో రాష్ట్రంలో వ్యవస్థల మూలాలు కదిలిపోయాయి.. వ్యవస్థలన్నింటినీ నిర్లక్ష్యం, నిర్లిప్తత ఆవహించిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టాలు తప్పిన వ్యవస్థలను తిరిగి గాడిలో పెట్టడానికే చాలా సమయం వెచ్చించాల్సి వస్తోందన్నారు. శాఖాపరంగా సమీక్షలు చేస్తున్నప్పుడు గత ఐదేళ్లలో వ్యవస్థలు ఎంత దారుణంగా పని చేశాయనేది బయటపడుతోందన్నారు. ఈ పద్ధతి పూర్తిగా మారాలని, ప్రజల బాగు కోసం, రాష్ట్ర క్షేమం కోసం పనిచేసే విధానం అందరిలో రావాలని ఆకాంక్షించారు. బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఒకప్పుడు సైబరాబాద్ ప్రాంతం రాళ్లు, రప్పలుగా ఉండేది.. ఆ రాళ్లు, రప్పల్లోనే భవిష్యత్తును చూపిన గొప్ప నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. ఆయన నాయకత్వంలో, మార్గదర్శకంలో మనమంతా పనిచేయడం అదృష్టంగా భావించాలి. రాష్ట్ర భవిష్యత్తు మీద ఆయనకున్న విజన్ అద్భుతం. దానికి అనుగుణంగా మనం ముందుకు వెళ్తే రాష్ట్రం కచ్చితంగా అభివృద్ధి ఆంధ్రగా మారుతుంది. మీచేతిలో అతి పెద్ద జిల్లా వ్యవస్థలున్నాయి. వాటిని ప్రజల కోసం,ప్రభుత్వ పాలసీలను వారికి అందించడం కోసం బలంగా పని చేయించే బాధ్యత మీ మీద ఉంది. దాన్ని పటిష్టంగా అమలు చేసేలా చూడండి. అంతా కలిసి వ్యవస్థలను బలోపేతం చేద్దాం. సరికొత్త ఆంధ్రప్రదేశ్ రూపకల్పనకు సమష్టిగా ముందడుగు వేద్దామని పవన్ పిలుపు ఇచ్చారు.

ప్రజల అభ్యున్నతి కోసం పాలసీలు తానుకురావాల్సిన బాధ్యత పాలకులుగా మాపై ఉంటే... వాటిని అంతే సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత కార్య నిర్వాహక వ్యవస్థగా కలెక్టర్లపైన ఉంటుందన్నారు. అప్పుడే ప్రజలకు మంచి పాలన, సుస్థిరమైన అభివృద్ధి సమపాళ్లలో అందుతుంది. గత ఐదేళ్లుగా ఈ పద్ధతి పూర్తిగా పక్కన పెట్టేశారు. ప్రజాస్వామ్య విరుద్ధంగా సాగిన అప్పటి పాలనను కలిసికట్టుగా ఎదుర్కోవాలనే గత ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళ్లి వారి ఆశీర్వాదం పొందాం. గత ప్రభుత్వ హయాంలో మేము ఎన్నో ఇబ్బందులు, కష్టాలు ఎదుర్కొనే ముందుకు వెళ్లాం. అప్పటి పాలకులు చట్టాలు, నిబంధనలు పట్టించుకోలేదని పవన్ విమర్శించారు.

### కళ్ల ముందే తప్పు జరుగుతున్నా స్పందన లేదు

రాజ్యాంగ విరుద్ధ నిర్ణయాలను నియంత్రించే శక్తి ఉన్న బ్యూరోక్రసీ కూడా నిస్సహాయంగా ఉండటం చూసి బాధ కలిగింది.ఇంతమంది బ్యూరోక్రాట్లకు అప్పట్లో జరిగిన అన్యాయాలను ఎదిరించే ధైర్యం లేకపోయింది. ఆ నిస్సహాయత నుంచే మేం రోడ్ల మీదకు వచ్చి ప్రజల తరపున పోరాడాం.సినిమా టికెట్ల దగ్గర నుంచి ఇసుక వరకు, మద్యం అమ్మకాల దగ్గర నుంచి సహజ వనరుల దోపిడీ వరకు కళ్ల ముందే తప్పు జరుగుతున్నా అప్పట్లో ఎవరూ స్పందించలేదు. కష్టపడి సివిల్స్ పాసై ముస్సోరిలో ఐఏఎస్, హైదరా బాద్‌లో ఐపీఎస్ శిక్షణ పొంది, పాలనలో నిష్ణాతులుగా బయటకు వచ్చే అధికారులు గత ప్రభుత్వంలో ఏం జరిగినా మౌనంగా ఉండిపోవడం చూసి ఆశ్చర్యమేసేది. సిరియా, శ్రీలంక వంటి దేశాల్లో పాలకులు విఫలమైనా కార్యనిర్వాహక వ్యవస్థ బలంగా నిలబడి పరిస్థితిని చక్కదిద్దింది. గత ప్రభుత్వ పాలకులు చేసిన ఎన్నో అకృత్యాలకు ప్రజలు బలయ్యారు. ఇప్పుడు కుప్పలుతెప్పలుగా ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు చూస్తుంటే బాధేస్తోంది. జీతభత్యాలు లేక ఉద్యోగులు, సిబ్బంది బాధపడ్డారు. ప్రజలకు అన్ని విషయాల్లోనూ బాధలు ఎక్కువయ్యాయి. సత్యసాయి జిల్లాలో వాటర్ స్కీమ్‌లో పని చేసే క్షేత్ర స్థాయి సిబ్బందికి వేతనాలు నెలల తరబడి అందలేదని నా దృష్టికి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాం. అలాంటి సమస్యలు రాష్ట్రంలో చాలా ఉన్నాయి. వాటిని పరిష్కరించేందుకు కార్యనిర్వాహక వ్యవస్థ బలంగా పనిచేయాలి. అప్పుడే అన్ని వర్గాలకు సరైన మేలు జరుగుతుంది. ప్రజలలో ఇప్పుడు బలమైన చైతన్యం ఉంది. ఏతప్పు జరిగినా వారు తిరగబడతారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు నిర్లక్ష్యాన్ని వీడి, సీరియస్‌గా పని చేయాలని పవన్ పిలుపు ఇచ్చారు.

### మూడు చెక్ పోస్టులు పెట్టినా ఆగని స్మగ్లింగ్

కాకినాడ పోర్టులో ఇటీవల నేను పర్యటించినప్పుడు అక్కడ బియ్యం స్మగ్లింగ్ జరుగుతున్న తీరు చూసి షాక్ అయ్యాను. నేను పర్యటించక ముందు చాలాసార్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటించి స్మగ్లింగ్‌ను అడ్డుకునేందుకు కొన్ని సూచనలు చేశారు. మూడు చెక్ పోస్టులను ఏర్పాటు చేయించారు. అయినప్పటికీ నేను వెళ్లి స్వయంగా పరిశీలించిన సందర్భంగా ఎన్నో అవకతవకలు నా దృష్టికి వచ్చాయి. స్మగ్లింగ్ కార్యకలాపాలు యథేచ్ఛగా జరగడం చూసి వ్యవస్థలు ఎంత నిర్లక్ష్యంగా పనిచేస్తున్నాయో అర్థమైంది. పాలకులు తీసుకుంటున్న నిర్ణయాలను అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితి వస్తోంది. అక్కడున్న కలెక్టర్‌తో పాటు జిల్లా ఎస్పీపైన కూడా ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాల్సిన బాధ్యత ఉందని పవన్ అన్నారు.

### స్మగ్లింగ్ నిరోధించకపోతే...

కేవలం బియ్యం స్మగ్లింగ్ కోసం మాత్రమే నేను మాట్లాడలేదు. స్మగ్లింగ్ వంటి కార్యకలాపాలు నిరోధించలేకపోతే దేశానికి హాని కలిగించే తీవ్రవాద మూకలు, పేలుడు పదార్థాలు సులభంగా తీరం నుంచి రావడానికి ఆస్కారం ఉంది. 2008లో కసబ్ లాంటి తీవ్రవాదులు ముంబై పోర్టు నుంచి దేశంలోకి వచ్చి 300 మంది ప్రాణాలు బలిగొన్నారు. కాకినాడ పోర్టు భద్రంగా లేకపోతే అలాంటివి జరగవు అని గ్యారెంటీ ఏంటి? కేవలం అక్రమ బియ్యం నిరోధం పైనే కాకుండా రాబోయే విపత్తులను కూడా దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరం ఉందని పవన్ వివరించారు.

### ఏపీ సివిల్ సర్వీస్ అధికారులు నాడు - నేడు

నేను చెప్పేది ఒక్కటే రాష్ట్రం కోసం, ప్రజల కోసం సమన్వయంతో పని చేయాల్సిన సమయం ఇది. మీరు మరింత జాగ్రత్తగా పనిచేయాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉచిత ఇసుక విధానం మీద చాలాసార్లు సమీక్షలు చేసి పలు సూచనలు చేశారు. నేను కూడా పలు శాఖలపై, వాటి పని తీరుపై ప్రభుత్వ విధానాలను బ్యూరోక్రాట్లకు తెలియజేస్తున్నాను. వ్యవస్థల్లో చాలా నిర్లక్ష్యం పేరుకుపోయింది. దీన్ని పూర్తిగా తొలగించాలి. ప్రజలు మా నుంచి చాలా ఆశిస్తున్నారు. దానిని మీ సహకారం లేకుండా మేము చేరుకోలేమని భావిస్తున్నాం. గతంలో ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీస్ అధికారులంటే దేశం మొత్తానికి బ్రాండ్ అంబాసిడర్ మాదిరిగా ఉండేవారని, ఇటీవల ఢిల్లీ పర్యటనలో కూడా కొందరు పెద్దలు చెప్పారు. గత ఐదేళ్లలో ఈ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. సివిల్ సర్వీస్ అధికారులు ఎలా ఉండకూడదో ఆంధ్ర అధికారులను చూపిస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోండి. మీరు ప్రజలకు మంచి చేస్తే మా నుంచి పూర్తి సహకారం ఉంటుంది. మీ ఆలోచనలు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేవి అయితే మేము వాటిని ముందుకు తీసుకెళ్లే బాధ్యతను మీ పర్యవేక్షణలోనే అమలు జరిపిస్తామని పవన్ చెప్పారు.

---

# జగన్‌రెడ్డి హయాంలో కుంభకోణాలపై

- ప్రత్యేక మంత్రిత్వ శాఖతో దర్యాప్తు చేయించాలి
- ఐదేళ్లు రాష్ట్రాన్ని లూటీ చేసి సర్వనాశనం చేశారు
- విశాఖలో అడ్డగోలుగా భూములను దోచుకున్నారు
- కె.వి.రావును బెదిరించి కాకినాడ పోర్ట్ లాక్కున్నారు
- విద్యుత్ కొనుగోళ్లలో అక్రమాలతో భారం మోపారు
- బీజేపీ ఫ్లోర్ లీడర్ పెన్మత్స విష్ణుకుమార్‌రాజు ఫైర్

విజయవాడ(చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వంలో జగన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కుంభకోణాలు వెలికితీసి దర్యాప్తు చేయడానికి కూటమి ప్రభుత్వం ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని బీజేపీ ఫ్లోర్ లీడర్ పెన్మత్స విష్ణుకుమార్‌రాజు డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో వారధి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి బీజేపీ ఫ్లోర్ లీడర్ విష్ణుకుమార్‌రాజు, ఆధోని ఎమ్మెల్యే వి.పార్థసారథి వినతులు స్వీక రించారు. ఈ సందర్భంగా తమను కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. 2019-24 మధ్య ఏపీని అన్ని విధాలా నాశనం చేశారు.. వైఎస్ బిడ్డగా అవకాశం ఇస్తే అడ్డగోలుగా దోచారు.. ఈసారి రెండు స్థానాలు కూడా జగన్‌కు వచ్చే అవకాశం లేదని స్పష్టం చేశారు. జగన్ చేసిన అన్ని కుంభకోణాలపై ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి దర్యాప్తు చేయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. వైసీపీ నాయకులు చాలామంది దుర్మార్గంగా వ్యవహరించారు.. కాకినాడ పోర్ట్‌ను కె.వి.రావును బెదిరించి లాక్కున్నారు.. వాటిపై విచారణ చేసి కె.వి.రావుకు ప్రభుత్వం న్యాయం చేయా లని కోరారు. జగన్, అదానీ మధ్య జరిగిన ఒప్పందంలో రూ.1750 కోట్లు అవినీతి జరిగింది..జగన్ డబ్బులు తీసుకున్నట్లు దర్యాప్తు సంస్థలు నిర్ధారించాయి..ఆయన ధన దాహానికి ఇప్పుడు ప్రజలపై విద్యుత్ భారం పడింది.. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రూ.650 కోట్లకు గంగవరం ప్రాజెక్టును ఎలా అప్పగించారు? అదానీ ఏమైనా నీ తల మీద తుపాకీ పెట్టి ఇవ్వమన్నారా? అని ప్రశ్నించారు. విశాఖలో అడ్డగోలుగా భూములను భయపెట్టి దోచుకున్నారు.. ప్రైవేటు ఆస్తులను కూడా బలవంతంగా లాక్కున్నారు. జగన్ తన ఇంటిని మొత్తం పూర్తిగా మూసివేశారు..ఒకసారి వాస్తును కూడా పరిశీలించండి అంటూ వ్యంగ్యోక్తులు విసిరారు. వచ్చే ఎన్నికలలో ఎలాగూ వైసీపీ ఓటమి ఖాయం. కనీసం మీరైనా అసెంబ్లీకి వచ్చేలా పని చేసుకోండి అంటూ వైసీపీపై విమర్శల బాణాలు సంధించారు.

### బీసీలకు బీజేపీతోనే రాజ్యాధికారం

ఆధోని ఎమ్మెల్యే వి.పార్థసారథి మాట్లాడుతూ వైసీపీకి కూటమి ప్రభుత్వాన్ని విమ ర్శించడానికి ఏ విషయం దొరకడం లేదు..కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వరుస క్రమంలో అమలు చేస్తుందని తెలిపారు.

బీజేపీలో బీసీలందరూ చేరేందుకు సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. బీసీలకు రాజ్యాధికారం కల్పించిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమేనని నొక్కి వక్కాణించారు. ఆర్.కృష్ణయ్యను దేశ రాజకీయాల్లో కీలక పాత్ర కోసం జాతీయ పార్టీ రాజ్యసభకు ఎంపిక చేసిందన్నారు. దేశ హితం కోసం భవిష్యత్‌లో అనేక బిల్లులు పార్లమెంటు ముందుకు రావలసిన అవసరం ఉందన్నారు. అందువల్ల కృష్ణయ్యకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. సానా సతీష్, బీద మస్తాన్ రావు, ఆర్.కృష్ణయ్య నామినేషన్ల పరిశీలన పూర్తి అయిందని ప్రకటించడం లాంఛనమే నని పార్థసారథి వివరించారు. శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండలం కాపుగోపాల పురం గ్రామానికి చెందిన బడియాల అప్పలనాయుడు వరి రైతు పడుతున్న ఇబ్బందు లను వివరించారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని బీజేపీ ఎమ్మెల్యేలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నేతలు పైడి వేణుగోపాల్, షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు బాటలో నడుద్దాం

- ఏపీ పునర్నిర్మాణానికి కలిసి పనిచేద్దాం
- ముఖ్యమంత్రి తపనంతా రాష్ట్ర అభివృద్ధి గురించే
- ఆయన పనితీరు అందరికీ మార్గదర్శకం
- జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆర్థికమంత్రి పయ్యావుల



అమరావతి (చైతన్యరథం): ఏపీని పునర్మించేందుకు అందరం కలిసి పనిచేద్దామని జిల్లాల కలెక్టర్లకు రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ పిలుపు ఇచ్చారు. చంద్రబాబు మొదటిసారి సీఎం అయినప్పుడు ఎంత తపనతో పని చేశారో ఇప్పుడూ అదే తపనతో రాష్ట్ర అభివృద్ధి కోసం కష్టపడుతున్నారన్నారు. ప్రజల కోసమే జీవితం, ప్రతి పనిలోనూ మానవత్వం అనే లక్ష్యంతో పాలన అందిస్తున్నారని తెలిపారు. బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో మంత్రి కేశవ్ మాట్లాడుతూ ప్రజల ఆశలకు, ఆశయాలకు అనుగుణంగా ఈ సమావేశంలో చర్చిద్దామన్నారు. సీఎం చంద్రబాబు సూచనలు, సలహాలకు అనుగుణంగా కార్యక్రమాలను అమలు చేద్దాం. 1994 నుండి అంటే దాదాపు 30 ఏళ్ల నుండి సీఎం చంద్రబాబుతో ప్రయాణం చేస్తున్నాం. ఆయన పనితీరు అందరికీ మార్గదర్శకమని మంత్రి కేశవ్ అన్నారు.

## అప్పే ప్రధాన సమస్య

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వారసత్వంగా వచ్చిన ప్రధాన సమస్య రాష్ట్రంపై రూ.10 లక్షల కోట్ల అప్పు అని తెలిపారు. ఆ ఇబ్బందులు అధిగమించి రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేద్దామన్నారు. రాష్ట్రంలో ఆర్థిక శాఖ సమస్యలు, లక్ష్యాలకు సంబంధించి ఆయన ప్రధానంగా వివరించారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి నెలలో 99శాతం రాష్ట్ర ఆదాయం జీతభత్యాలకే సరిపోయిన పరిస్థితి ఉంది. అంతకుముందు రెండేళ్లు 107శాతం రాష్ట్ర ఆదాయం జీతభత్యాలకే వెచ్చించిన పరిస్థితి ఉండేది. ఒక లక్షా 14వేల కోట్ల రూపాయల బకాయిలను వెంటనే చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత ప్రభుత్వంలో ప్రతి వ్యవస్థను నిర్వీర్యం చేశారు. తాజాగా రెండు జిల్లాల్లో రివ్యూ చేశాను. వాస్తవ పరిస్థితులు చూస్తే చాలా బాధనిపిస్తోంది. కేసీ కెనాల్‌కు రూ.3 కోట్లు ఖర్చు పెడితే సరిపోయేది, కానీ అది కూడా చేయలేదు. దీంతో కేసీ కెనాల్ గత ఐదేళ్లలో నాశనం అయిందని మంత్రి కేశవ్ అన్నారు.

## చంద్రబాబు అడుగుజాడల్లో నడుద్దాం

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒకవైపు అప్పులు, ఆగిపోయిన ప్రాజెక్టులు, మరోవైపు ప్రజల ఆశలు, ఆకాంక్షలు ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. మరో వ్యక్తి అయితే నిద్రపోలేని పరిస్థితి.. కానీ సీఎం చంద్రబాబు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కష్టపడుతున్నారు. నేను ఈ రోజు ఆర్థిక శాఖ మంత్రిగా ఈ స్థాయికి రావడం వెనుక సీఎం చంద్రబాబు అందించిన ప్రోత్సాహం ఎంతో ఉంది. మనమంతా ఆయన అడుగుజాడల్లో పని చేద్దాం. ఆయన హైదరాబాద్‌ని ఎలా అభివృద్ధి చేశారనేది గమనించండి. ఈ రాష్ట్రాన్ని కూడా మళ్లీ పరుగులు పెట్టిస్తారు. 10 యూనివర్సిటీల్లో నేర్చుకోలేని విజ్ఞానాన్ని మనం చంద్రబాబు వద్ద నేర్చుకోవచ్చు. చంద్రబాబు వద్ద పనిచేయడం ఒక గొప్ప అవకాశమని మంత్రి కేశవ్ అన్నారు.

### సీఎం టీమ్‌గా ప్రజల కోసం కష్టపడదాం

ప్రతి రూపాయి సంపాదించడానికి ఎంతో కష్టపడుతున్నాం. మిగిలిన శాఖలు కూడా ఒక రూపాయి ఖర్చు చేసేటప్పుడు జాగ్రత్తగా ఆలోచించి ఖర్చు చేయాలి. ముఖ్యమంత్రి ఈ ఆరు నెలల్లో మూడు నెలల పాటు తన డిన్నర్‌ని సెక్రటరియేట్ లోనే చేశారు. ఆయన ఎందుకు అంత కష్టపడుతున్నారు అంటే ప్రజలకు సేవ చేయాలి, పని చేయాలి అనే తపన. ఆయన పని చేస్తున్న తీరు చూస్తే, రాష్ట్ర అభివృద్ధిపై తిరిగి నమ్మకం కలుగుతోంది. ఈ రాష్ట్రాన్ని పునర్మించడానికి మనవంతు పని చేద్దాం. మన సీఎం టీమ్‌గా.. ప్రజల కోసం పనిచేద్దాం. రాష్ట్ర ప్రజలకు నమ్మకం కలిగించే అధికార బాధ్యతల్లో మీరున్నారు.. దీన్ని సద్వినియోగం చేసుకుందామని మంత్రి కేశవ్ పిలుపు ఇచ్చారు.

## సీఎం చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా..

# విజన్-2047 లక్ష్యంగా ముందుకు

- పేదలకు మెరుగైన జీవనం కోసం డిప్యూటీ సీఎం పవన్ తపన
- ఏపీకి బ్రాండ్ అంబాసిడర్‌గా మంత్రి లోకేష్
- ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులు కలెక్టర్లే
- రాష్ట్రాభివృద్ధికి అందరం కలిసి పనిచేద్దాం
- భూ సమస్యలను పరిష్కరిద్దాం
- జిల్లా కలెక్టర్ల సదస్సులో రెవెన్యూ మంత్రి అనగాని



అమరావతి (చైతన్యరథం): సీఎం చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా, విజన్ ఆంధ్రా - 2047 లక్ష్యంగా ముందుకెళ్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్స్, స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ ఉద్ఘాటించారు. బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో మంత్రి అనగాని మాట్లాడుతూ మంత్రులు, డీజీపీ, కలెక్టర్లు, శాఖాధిపతులు, ఇతర సిబ్బంది అందరికీ స్వాగతం పలుకుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలు, ఆలోచనలను చర్చించుకోవడానికే ఈ సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు.

పేదవాడికి మెరుగైన జీవనం కల్పించాలని తపన పడే వ్యక్తి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఆంధ్రాకు మంత్రి నారా లోకేష్ ఒక బ్రాండ్ అంబాసిడర్‌గా మారారని మంత్రి అనగాని కొనియాడారు.

## కబ్జాదారుల భరతం పడతాం

ఈ రాష్ట్రానికి వారసత్వంగా అప్పులు, భూకబ్జాలు, డ్రగ్స్ మాఫియా వచ్చాయి. ప్రజలకు వారసత్వంగా వచ్చే భూమిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. అలాంటి భూమి కబ్జాకు గురయ్యిందంటే ఆ బాధ వర్ణనాతీతం. గత ఐదేళ్లలో రాష్ట్రంలో ఎన్నో భూకబ్జాలు జరిగాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. భూఅక్రమార్కుల వెన్నులో వణుకు పుట్టించేలా ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తీసుకొచ్చాం. ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్‌కి అసెంబ్లీలో ఆమోదం లభించింది. త్వరలోనే చట్టం కాబోతోంది. ల్యాండ్ గ్రాబింగ్‌కు పాల్పడితే పదేళ్ల జైలు శిక్ష వంటి కఠిన నిబంధనలు తీసుకురాబోతున్నాం. రాబోయే రోజుల్లో పేదవాడికి తన భూమిపై హక్కులు కల్పించేలా చేస్తాం. గత ప్రభుత్వంలో 9.26 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు ఫ్రీ హోల్డ్ పేరుతో పేదలనుంచి రాయించుకున్నారు. అందులో 4.21 లక్షల ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయి. అంటే 45 శాతం భూములు కబ్జా చేశారని తేలింది. వీరందరికీ నూతన చట్టంతో గుణపాఠం చెప్పబోతున్నామని మంత్రి అనగాని స్పష్టం చేశారు.

### ఇళ్ల పట్టాల పేరుతో స్కాం

గత ప్రభుత్వంలో ఇళ్ల పట్టాల పేరుతో మరో స్కాం చేశారు. ప్లాట్లను తీసుకున్నవారు అమ్ముకోవచ్చని చెప్పారు. అలా చేసిన వారందరిపై చర్యలు తీసుకుంటాం. 45వేల ఎకరాలను వైసీపీ పెద్దల అనుయాయులకే అసైన్డ్ చేశారు. గ్రీవెన్స్‌లో రెవెన్యూశాఖలోనే అత్యధిక ఫిర్యాదులు వస్తున్నాయి.

భూ సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో ఈనెల 6వ తేదీ నుంచి రెవెన్యూ సద స్సులు నిర్వహిస్తున్నాం. వస్తున్న ఫిర్యాదులను అక్కడికక్కడే పరిష్కరించే చర్యలు చేపడుతున్నాం. అక్రమాలకు పాల్పడిన అధికారులపైనా చర్యలు తీసుకుంటాం.ఇప్పటివరకు 31,324 ఫిర్యాదులు వస్తే 400సమస్యలకు వెంటనేపరిష్కారం చూపించాం. మిగతా వాటిని ఎందుకు పరిష్కరించలేకపోయామనే దానిపై పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి అనగాని చెప్పారు.

### రీ సర్వేపై అపోహలు తొలగించాలి

రీసర్వేపై ప్రజల్లో నెలకొన్న అపోహలు తొలగించాల్సిన అవసరం ఉంది. గత ప్రభుత్వంలో సర్వే రాళ్లు, భూహక్కు పత్రాలపై కూడా వాళ్ల బొమ్మలు వేయించుకున్నారు. ఇప్పుడు రూ.12 కోట్లు వెచ్చించి వాటిని తొలగిస్తున్నాం. గ్రీవెన్స్‌లో వస్తున్న ఫిర్యాదులను పరిష్కరించాకే రాజముద్ర, క్యూఆర్ కోడ్, ల్యాండ్ మ్యాప్‌తో కూడిన భూహక్కు పత్రాలు అందిస్తాం. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలిచేది కలెక్టర్లు. రాష్ట్రాభివృద్ధిలో ఐఏఎస్ ఆఫీసర్లకు ఇదొక మంచి అవకాశం. రాబోయే రోజుల్లో ఎలాంటి భూసమస్యలు లేకుండా చేద్దాం. సమస్యలకు పరిష్కారం చూపించేలా చర్చిద్దామని మంత్రి అనగాని సూచించారు.

# మంగళగిరిలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

## - మంత్రి లోకేష్ ఆదేశాలతో పంపిణీ చేసిన స్థానిక నేతలు

మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి నియోజకవర్గ ప్రజల ఆరోగ్యాలకు కూటమి ప్రభుత్వం చేయూతనందిస్తుందని టీటీడీ పాలక మండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో టీడీపీ నాయకులు బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. మంగళగిరి పట్టణంలోని 25వ వార్డు హుస్సేన్ కట్టకు చెందిన కందుల వీర రాఘవులకు రూ 30,786, 2వ వార్డుకు చెందిన కడియం హనుమంతురావు కుమారుడు సుజయివాన్‌కు రూ 45,084 విలువైన చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. 26వ వార్డుకు చెందిన షేక్ మీరాబీ గుంటూరు నగరంలోని విజయ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ముందస్తు చికిత్స చేయించుకోవడానికి సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.60,000 వేల ఎల్వోసీ చెక్కును టీడీపీ నాయకులు ఆమె ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్కరూ కూడా ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతోనే సీఎం చంద్రబాబు





నాయుడు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు ఊట్ల కనకదుర్గ మల్లేశ్వరి, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని, 2వ వార్డు అధ్యక్షులు సుఖమంచి గిరిబాబు, 26వ వార్డు అధ్యక్షులు ఉద్దంటి గాంధీ, పట్టణ కమిటీ సభ్యులు కారంపూడి చిరంజీవి, తాడిగిరి సుధీర్, రంగిశెట్టి బాబీ, ఊట్ల కనకమల్లికార్జున్ రావు, షేక్ సలీమ్ భాష, షేక్ హజరత్ అలీ, కాటు రవికుమార్, పాగోలు శంకర్, వాకా సంధ్య, బిట్రా కోటేశ్వరావు, షేక్ చిన్నతంగేళ్ల, గంజి లక్ష్మయ్య, పటాన్ నాగుల్ ఖాన్, బిట్రా సూర్యచంద్రరావు, కాటా బత్తుల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

## వచ్చే మార్చి 1 నుండి 20 వరకు పరీక్షలు - విద్యార్థులకు 'ఆల్ ది బెస్ట్' చెప్పిన మంత్రి లోకేష్

FORE NOON
Time: 9.00 A.M to 12.00 Noon.

| Day & Date | I year Examinations |
|---|---|
| Saturday 01-03-2025 | PART - II: 2nd LANGUAGE PAPER-I |
| Tuesday 04-03-2025 | PART - I: ENGLISH PAPER- I |
| Thursday 06-03-2025 | PART-III: MATHEMATICS PAPER-IA, BOTANY PAPER-I, CIVICS PAPER-I |
| Saturday 08-03-2025 | MATHEMATICS PAPER - IB, ZOOLOGY PAPER - I, HISTORY PAPER - I |
| Tuesday 11-03-2025 | PHYSICS PAPER -I, ECONOMICS PAPER- I |
| Thursday 13-03-2025 | CHEMISTRY PAPER - I, COMMERCE PAPER - I, SOCIOLOGY PAPER - I, FINE ARTS, MUSIC PAPER - I |
| Monday 17-03-2025 | PUBLIC ADMINISTRATION PAPER-I, LOGIC PAPER- I, BRIDGE COURSE MATHEMATICS PAPER- I (FOR Bi.P.C STUDENTS) |
| Wednesday 19-03-2025 | MODERN LANGUAGE PAPER - I, GEOGRAPHY PAPER- I |

FORE NOON
Time: 9.00 A.M to 12.00 Noon.

| Day & Date | II year Examinations |
|---|---|
| Monday 03-03-2025 | PART - II: 2nd LANGUAGE PAPER-II |
| Wednesday 05-03-2025 | PART - I: ENGLISH PAPER- II |
| Friday 07-03-2025 | PART-III: MATHEMATICS PAPER-II A, BOTANY PAPER-II, CIVICS PAPER-II |
| Monday 10-03-2025 | MATHEMATICS PAPER- II B, ZOOLOGY PAPER- II, HISTORY PAPER- II |
| Wednesday 12-03-2025 | PHYSICS PAPER -II, ECONOMICS PAPER- II |
| Saturday 15-03-2025 | CHEMISTRY PAPER -II, COMMERCE PAPER -II, SOCIOLOGY PAPER - II, FINE ARTS, MUSIC PAPER - II |
| Tuesday 18-03-2025 | PUBLIC ADMINISTRATION PAPER-II, LOGIC PAPER - II, BRIDGE COURSE MATHEMATICS PAPER-II (FOR Bi.P.C STUDENTS) |
| Thursday 20-03-2025 | MODERN LANGUAGE PAPER- II, GEOGRAPHY PAPER- II |

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ఇంటర్‌మీడియట్ పరీక్షల షెడ్యూల్‌ను విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ బుధవారం విడుదల చేశారు. వచ్చే ఏడాది (2025) మార్చి 1 నుండి 19 వరకు ఇంటర్ మొదటి సంవత్సరం, మార్చి 3 నుండి 20వ తేదీ వరకు ఇంటర్ రెండో సంవత్సరం పరీక్షలు నిర్వహించనున్నారు. ఇంటర్ లో ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష ఫిబ్రవరి 1వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహిస్తారు. ఎన్విరాన్ మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షను ఫిబ్రవరి 3న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహిస్తారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు ప్రాక్టికల్ ఎగ్జామ్స్ ఫిబ్రవరి 10 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఇంటర్ ఒకేషనల్ కోర్సుల విద్యార్థులకు ప్రాక్టికల్స్ ఫిబ్రవరి 5 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్నారు. పరీక్షలు రాసే విద్యార్థులందరికీ మంత్రి లోకేష్ శుభాభినందనలు తెలియజేశారు. విద్యార్థులు పరీక్షల సన్నద్ధతపై దృష్టి కేంద్రీకరించి, ప్రణాళికా బద్ధంగా సిద్ధం కావాలని సూచించారు. ఒత్తిడికి లోను కాకుండా, ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ సన్నద్ధమై పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.

# వచ్చే మార్చి 17 నుంచి 31 వరకు టెన్త్ పరీక్షలు

## షెడ్యూల్ విడుదల చేసిన మంత్రి లోకేష్

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్‌ను విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ బుధవారం విడుదల చేశారు. వచ్చే ఏడాది (2025) మార్చి 17 నుండి 31 వరకు టెన్త్ పరీక్షలు జరగనున్నాయి. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా, మరింత మెరుగ్గా సన్నద్ధమయ్యేందుకు వీలుగా పరీక్షలను రోజు మార్చి రోజు నిర్వహించేలా షెడ్యూల్ రూపొందించామని మంత్రి లోకేష్ తెలిపారు. ఈ అదనపు సమయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని మరింత మెరుగైన ఫలితాలు, మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. పరీక్షలకు హాజరవుతున్న తమ్ముళ్లు, చెల్లెళ్లు మంచి ఫలితాలు సాధించాలని శుభాభినందనలు తెలియజేశారు.

| DATE & DAY | SUBJECT & PAPER | MAXIMUM MARKS | TIME | PAPER CODE |
|---|---|---|---|---|
| 17.03.2025 MONDAY | First Language (Group-A) | 100 | 09:30 AM to 12:45 PM | 01T & 02 T, 01A & 02A, 01K & 02K, 01U & 02U, 01'O' & 02'O' and 01H & 02H |
| | First Language Paper-I (Composite Course) | 70 | 09:30 AM to 12:45 PM | 03T , 03U |
| 19.03.2025 WEDNESDAY | Second Language | 100 | 09:30 AM to 12:45 PM | 09H,09T ,11E |
| 21.03.2025 FRIDAY | English | 100 | 09:30 AM to 12:45 PM | 13E & 14E |
| 22.03.2025 SATURDAY | First Language Paper-II (Composite Course) | 30 | 09:30 AM to 11:15 AM | 04S,05,06 and 08 H |
| | OSSC Main Language Paper-I (Sanskrit, Arabic, Persian) | 100 | 09:30 AM to 12:45 PM | 23,25 & 27 |
| 24.03.2025 MONDAY | Mathematics | 100 | 09:30 AM to 12:45 PM | 15E & 16E, 15T& 16T, 15A & 16A, 15K & 16K, 15U &16U, 15'O' & 16'O' and 15H & 16H |
| 26.03.2025 WEDNESDAY | Physical Science | 50 | 09:30 AM to 11:30 AM | 19E , 19T, 19A , 19K, 19U , 19'O' and 19H |
| 28.03.2025 FRIDAY | Biological Science | 50 | 09:30 AM to 11:30 AM | 20E, 20T, 20A, 20K, 20U, 20'O', & 20H |
| 29.03.2025 SATURDAY | OSSC Main Language Paper-II (Sanskrit, Arabic, Persian) | 100 | 09:30 AM to 12:45 PM | 24,26 & 28 |
| | SSC Vocational Course (Theory) | 40<br>30 | 09:30 AM to 11:30 AM | 31 to 58 61 to 100 |
| 31.03.2025 MONDAY | Social Studies | 100 | 09:30 AM to 12:45 PM | 21E & 22E, 21T & 22T, 21A & 22A, 21K & 22K, 21U & 22U, 21'O'& 22 'O', and 21H &22H |

చైతన్యరథం

# ఆరు నెలల్లో.. అభివృద్ధి దిశగా ఏపీ

అసమర్థ, నియంతృత్వ, మూర్ఖ పాలకుల విధానాలతో గత ఐదేళ్లలో ఆంధ్ర శిథిలమైంది. ఆర్థిక అరాచకంతో రాష్ట్రం అప్పులపాలైంది. ప్రజాస్వామ్యం అపహాస్యమైందీ.. అవినీతి, అరాచకం రాజ్యమేలింది! ఆ పరిస్థితుల్లో జరిగిన ఎన్నికల్లో ప్రజాక్షేత్రంలో దుర్మార్గ దుష్ట సంస్కృతికి చోటులేదన్న విస్పష్టమైన సందేశంతో.. పాలనా దక్షతకు పట్టంగట్టారు ప్రజలు. ఎన్నికల్లో ప్రజలు ప్రదర్శించిన పరిణతికి నిదర్శనంగా కారుచీకట్లో 'కాంతి రేఖ' మెరిసింది.

ఆంధ్రప్రదేశ్ అస్తిత్వమే ప్రశ్నార్థకమయిన వేళ రాష్ట్ర భవిష్యత్తును కాచుకోవడమే లక్ష్యంగా రాష్ట్ర పునర్నిర్మాణ మహాయజ్ఞానికి శ్రీకారం చుట్టింది కూటమి ప్రభుత్వం. ఐదు కోట్ల ఆంధ్రుల ఆశల, ఆకాంక్షల బరువును మోస్తూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు పూర్తైంది. రాష్ట్రం ప్రశాంతంగా వుంది. కష్టపడి తనను తాను నిర్మించుకుంటోంది. బూతుల రోతనుంచి బయటపడి నీతివంతమైన మనుగడ దిశగా నడక ఆరంభించింది. జగన్ అనే పాలెగాడి పాలబడి అధోగతి పాలైన ఆంధ్రను అభివృద్ధి బాటపట్టించడానికి ఆరునెలలుగా అలుపెరగక శ్రమిస్తున్నాడు సీఎం చంద్రబాబు. గత ఐదేళ్లలో దగాపడ్డ మధ్యతరగతి, అట్టడుగు వర్గాల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా విలక్షణ సంక్షేమపాలనకు శ్రీకారం చుట్టారు. ఏపీ అభివృద్ధికి అలంబనయ్యే పోలవరం, అమరావతి నిర్మాణాలను పరుగులు తీయించడం చంద్రబాబు దీక్షా దక్షతలకు నిలువుటద్దం. రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు తెచ్చి ఆర్థిక వృద్ధి, యువతకు ఉపాధి సాధించాలని తపన పడుతున్నారు.

గత ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలతో ఏపీ బ్రాండ్ దెబ్బతిన్న పరిస్థితుల్లో మళ్లీ బ్రాండ్‌ను నిలిపేదుందుకు కృషి చేస్తున్నారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర లక్ష్యంగా చంద్రబాబు ప్రణాళిక సిద్ధమైంది. పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టిస్తూ ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను తిరిగి తీసుకొచ్చేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. రాష్ట్రంలో పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు కేంద్రం నిర్ణయించింది. కొత్త ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటుతో గణనీయమైన పారిశ్రామికాభివృద్ధి, ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుంది. రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం తెచ్చిన నూతన పాలసీల ఫలితంగా కూడా పెట్టుబడులకు ఏపీ స్వర్గధామంగా నిలవనుంది. నూతన పాలసీలు పారిశ్రామిక వికాసంపై విశ్వాసం కలిగిస్తున్నాయి. పారిశ్రామికవేత్తలు, వ్యాపారదిగ్గజాలు తరలివచ్చేలా, విదేశీ కంపెనీలు సైతం పెట్టుబడులు పెట్టడానికి ఆకర్షణీయంగా, ఆదర్శంగా ఉన్నాయి. 15 శాతానికిపైగా వృద్ధిరేటు సాధనే లక్ష్యంగా నూతన పారిశ్రామిక పాలసీలు రూపొందించారు. గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వ విధానాలతో ఏపీవైపు చూడాలంటేనే హడలిన కార్పొరేట్లలో నమ్మకం పాదుగొల్పి, రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు తీసుకొచ్చే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించి, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారు.

ఎంతో జనాదరణ పొందిన పథకాల్లో ఒకటైన అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభించడం సీఎం చంద్రబాబు మానవతా దృక్పథానికి నిదర్శనం. ఐదు రూపాయలకే ఆకలి తీర్చే పవిత్రమైన కార్యక్రమం చేపట్టింది ప్రభుత్వం. పేదల పొట్టగొట్టిన జగన్ పాలనను జనం రద్దు చేసి, అన్నార్తుల ఆకలితీర్చే ప్రభుత్వానికి ప్రజలు పట్టంగట్టారు. 175 అన్న క్యాంటీన్లను ప్రారంభించి ఆకలితో అలమటించే పేదల ఆకలి తీరుస్తున్నారు. రూ.3 వేలుగా ఉన్న పింఛన్‌ను రూ.4 వేలకుపెంచి, అభాగ్యులకు ఆర్థికదన్ను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే సీఎం చంద్రబాబు మహోన్నత ఆశయం. ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా ప్రతి పేద కుటుంబం సురక్షితమైన, గౌరవప్రదమైన జీవితం గడుపుతూ వారికి భవిష్యత్‌పై భరోసా కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా 65,18,496 లక్షల మందికి అందిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నా ప్రతినెలా 1వ తేదీలోనే లబ్ధిదారుల ఇంటికివెళ్లి పింఛను పంపిణీ చేస్తున్నారు. దేశంలో ఎక్కువ పింఛన్లిచ్చే రాష్ట్రం ఏపీనే. ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా ఒక్క సామాజిక పింఛన్లకోసమే ఏటా రూ.34,000 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తూ ఐదేళ్లకు దాదాపు రూ.లక్షా 70 వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయడం సాహసోపేతమే. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు, భూబకాసురుల నుండి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించేందుకు ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ రూపకల్పన , దీపం-2 కింద ఇప్పటికే 40 లక్షలమందికి ఉచితగ్యాస్ సిలిండర్ల పంపిణీ, డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంపు, నిరుద్యోగ యువతకు 16,437 ఉపాధ్యాయ నియామకాలకు చర్యలు చేపట్టారు. ఉచిత ఇసుక సరఫరావల్ల 125 వృత్తులు, వ్యాపారాలకు చేయూత, తక్కువ ధరకే నాణ్యమైన మద్యం సరఫరా, రోడ్ల మరమ్మతు పనులు, గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం... ఇవన్నీ ప్రభుత్వ విజయాలే. ఆరునెలల్లో 4.6 లక్షలకు పైగా పెట్టుబడులతో 50కి పైగా జాతీయ అంతర్జాతీయ పరిశ్రమలు రాక, కేంద్రం నుండి అమరావతికి రూ.15 వేలకోట్లు, పోలవరానికి రూ. 12,500 కోట్లు సాధించడం, కర్నూలు జిల్లా ఓర్వకల్లు, కడప జిల్లా కొప్పర్తి పారిశ్రామిక పార్కులకు 25 వేల కోట్ల పెట్టుబడులు, విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్, రూ. 55 వేల కోట్ల విలువైన జాతీయ రహదారులు రెండున్నరేళ్లలో పూర్తి చేయడానికి కేంద్రం అనుమతి, రూ.70 వేలకోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు అనుమతులు పొందడం వంటి అనేక కార్యక్రమాలతో, చక్కటి అభివృద్ధి ప్రణాళికతో ఆంధ్రప్రదేశ్‌ని అభివృద్ధి బాట పట్టించడానికి కూటమి ప్రభుత్వం సర్వశక్తులు ఒడ్డుతుంటే, రాష్ట్రంలో తన ఉనికే ప్రశ్నార్థకమైందన్న ఉక్రోషంతో ప్రభుత్వంపై విషం కక్కుతున్నాడు జగన్‌రెడ్డి. ఎన్నికలలో ఓటమి సహించలేక, తన రాజ్యాన్ని శత్రువులు ఆక్రమించుకొన్నారన్న విధంగా అక్కసు వెళ్లగక్కుతున్నారు. కుర్చీ నాది, దానిలో కూర్చోవడానికి చంద్రబాబు ఎవరు? అనే ఆక్రోశంతో, ఆవేశంతో ఉడికి పోతున్నాడు జగన్. ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా ఆ కుర్చీ లాక్కోవాలని తపన పడుతున్నాడు. జగన్ మానసిక పరిస్థితి ఆందోళనకరంగా వుంది.

చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరునెలలే అయినప్పటికీ, రాష్ట్రం అన్ని రంగాలలో అధోగతి ఖలైందని జగన్ ముఠా గగ్గోలుపెడుతోంది. కూటమి పాలనలో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నట్టు చిత్రీకరించే ప్రయత్నం చేస్తోంది. చంద్రబాబు పాలనలో దమనకాండ పెచ్చరిల్లుతోందని ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. సోషల్ మీడియా ఉన్మాదులపై ఉక్కుపాదం మోపుతుంటే ప్రాథమిక హక్కులు హరిస్తారా? అంటూ జగన్ గుండెలు బాదుకొంటున్నారు. ప్రశ్నించే గొంతులను నొక్కేస్తారా? అంటూ నీతి వాక్యాలు వల్లెవేస్తున్న జగన్ అండ్ కో ఆరునెలల క్రితం వరకు వారు చేసిందేమిటి? అధికారంలో ఉన్నప్పుడు తాము ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నామన్న వాస్తవాన్ని విస్మరించి నియంతలా వ్యవహరించిన జగన్, ఇప్పుడు ఇదెక్కడి ప్రజాస్వామ్యమంటూ గతం మరచిపోయి గగ్గోలు పెడుతున్నారు. రాజకీయ ప్రత్యర్థులను వ్యక్తిగత శత్రువులుగా వేటాడారు. ఈ క్రమంలోనే వ్యవస్థలను, ముఖ్యంగా పోలీసు వ్యవస్థను తమ జేబు సంస్థగా మార్చిన జగన్, ఇప్పుడు పోలీసులు అధికార పక్షానికి తొత్తులుగా మారారంటున్నారు. ఇప్పుడు ప్రతిపక్షంలో కూర్చోవలసి రావడంతో అధర్మం రాజ్యమేలుతోంది అంటూ ఆదర్శాలు వల్లించడం జగన్‌కే చెల్లింది. ఆరు నెలల్లో చంద్రబాబు ప్రభుత్వం ఏంసాధించింది? ఏం సాధించలేదు? అన్న విషయం పక్కన పెడితే.. ప్రజలు మాత్రం స్వేచ్ఛను అనుభవిస్తున్నారు. ఇదివారి నీలిమీడియా, కూలిమీడియాకు కనిపించకపోవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో స్వేచ్ఛాయుత వాతావరణం ఉందని చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం అవసరం లేదు. తాను 30 ఏళ్ల పాటు అధికారంలో కొనసాగుతానని కలలు కన్నజగన్ రెడ్డికి.. మొన్న జరిగిన ఎన్నికల్లో ప్రతిపక్ష నేత హోదా కూడా ఇవ్వలేదు. తనకు ప్రతిపక్ష నాయకుడి హోదా ఇవ్వకపోతే శాసనసభకు హాజరుకాబోనని అంటున్న జగన్‌రెడ్డిని ఎలా అర్థం చేసుకోవాలి? తన బలపరాక్రమాల గురించి పదేపదే చెప్పుకొనే జగన్‌రెడ్డికి.. అసెంబ్లీకి వెళ్లే నైతిక ధైర్యం కూడా లేదా? శాసనసభలో చంద్రబాబును ఎదుర్కోలేరా? అసెంబ్లీకి రాకుండా ముఖం చాటేయడం పిరికితనం కాదా? అసెంబ్లీలో ప్రజాసమస్యలపై ప్రశ్నించకుండా బయట చేస్తానంటున్న ఉద్యమాలు ఎవరి కోసం? రాజ్యకాంక్షతో రాష్ట్ర ద్రోహిగా వైసీపీ మారుతోంది. ఏదేమైనా.. ఆరునెలల కూటమి పాలనలో ఆర్థిక విధ్వంసం నుంచి అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నది ఆంధ్రప్రదేశ్.

- నీరుకొండ ప్రసాద్

## మంత్రి కొల్లు సోదరుడి మృతి సంతాపం ప్రకటించిన సీఎం

అమరావతి(చైతన్య రథం) రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర సోదరుడు వెంకటరమణ హఠాన్మరణంపై సీఎం చంద్ర బాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంకటరమణ మృతిపై ముఖ్యమంత్రి తన సంతాపం తెలిపారు. మంత్రి రవీంద్ర కుటుంబంలో ఇది తీవ్ర విషాదమని... సోదరుని మృతిపై కొల్లు రవీంద్ర కుటుంబానికి తన సానుభూతి తెలుపుతున్నానని ముఖ్యమంత్రి అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థిస్తున్నట్లు సీఎం తెలిపారు.

### రాజధాని రైతుల ప్రత్యామ్నాయ రిటర్నబుల్ ప్లాట్ల
## కేటాయింపునకు నేడు ఈ-లాటరీ

అమరావతి (చైతన్యరథం): రాజధాని అమరావతి రైతుల ప్రత్యామ్నాయ రిటర్నబుల్ ప్లాట్లకు ఈ నెల 12న (గురువారం) ఈ-లాటరీ తీయనున్నట్లు ఏపీ సీఆర్డీఏ కమిషనర్ తెలిపారు. భూ సమీకరణ పథకంలో భూము లను ఏపీ సీఆర్డీఏకు అప్పగించిన రైతులకు ప్రత్యామ్నాయ రిటర్నబుల్ ప్లాట్లకు లాటరీ తీయనున్నారు. విజయవాడ లెనిన్ సెంటర్లోని ఏపీ సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో లాటరీ ప్రక్రియ నిర్వహించను న్నారు. అమరావతి పరిధిలో 14 గ్రామాలలోని రైతులకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్ ర్యాండమ్ సిస్టమ్ ద్వారా రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించనున్నారు. నవులూరు, కురగల్లు, నిడమర్రు, రాయపూడి, లింగాయపాలెం, మల్కాపురం, నెక్కల్లు, శాఖ మూరు, తుళ్లూరు, వెలగపూడి, మందడం, అనంతవరం, ఐనవోలు గ్రామాల రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించనున్నారు. సంబంధిత గ్రామాల ప్రజలు 12న జరిగే ఈ-లాటరీకి హాజరు కావాలని సీఆర్డీఏ ప్రకటన జారీ చేసింది.

## ఏపీలో బ్యాడ్మింటన్ అకాడమీ ఏర్పాటు చేయండి

### - బ్యాడ్మింటన్ కోచ్ గోపీచంద్‌కు శాప్ చైర్మన్ రవినాయుడు వినతి

అమరావతి (చైతన్యరథం): ఒడిశా రాష్ట్ర రాజధాని భువనేశ్వర్‌లోని కళింగా స్టేడియంలో నిర్మించిన బ్యాడ్మింటన్ హై పెర్ఫార్మెన్స్ సెంటర్ మాదిరిగానే ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలోనూ బ్యాడ్మింటన్ అకాడమీని అతి త్వరలోనే ఏర్పాటు చేయాలని బ్యాడ్మింటన్ నేషనల్ కోచ్ పుల్లెల గోపీచంద్‌ను ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవినాయుడు కోరారు. భువనేశ్వర్‌లోని కళింగాలో నూతనంగా నిర్మించిన "దాల్మియా భారత్ గోపీచంద్ బ్యాడ్మింటన్ హై పెర్ఫార్మెన్స్ సెంటర్‌కు" విచ్చేసిన గోపీచంద్‌ను శాప్ చైర్మన్ బుధవారం మర్యాదపూర్వకంగా



కలిశారు. ఏపీ రాజధాని అమరావతిలోనూ బ్యాడ్మింటన్ అకాడమీని స్థాపించాలని గోపీచంద్‌కు విన్నవించినట్లు రవినాయుడు తెలిపారు. స్పోర్ట్స్ సెంటర్లు, స్పోర్ట్స్ అకాడమీల స్థాపనకు సీఎం చంద్రబాబునాయుడు సిద్ధంగా ఉన్నారని, అవసరమైన మౌలికవసతుల కల్పనకు పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని గోపీచంద్‌కు వివరించానన్నారు. ఏపీలోనూ బ్యాడ్మింటన్ అకాడమీని తప్పకుండా ఏర్పాటు చేద్దామని, అకాడమీ స్థాపనకు సంబంధించి అనుమతుల కోసం ఎదురుచూస్తున్నామని గోపీచంద్ తెలిపారన్నారు. అనుమతులు రాగానే త్వరితగతిన బ్యాడ్మింటన్ అకాడమీని స్థాపిస్తామని గోపీచంద్ హామీ ఇచ్చినట్లు రవినాయుడు తెలిపారు.

## సూర్యలంక బీచ్‌ను అద్భుతంగా తీర్చిదిద్దుతాం

### - ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ

బాపట్ల (చైతన్యరథం); గత ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో అన్ని రంగాలతో పాటు పర్యాటక రంగం కూడా కుదేలయిందని రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీటీడీసీ) చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ విమర్శించారు. బాపట్ల పట్టణ సమీపంలోని సూర్యలంక బీచ్‌ని స్థానిక ఎమ్మెల్యే వేగేశ్న నరేంద్ర వర్మతో కలిసి నూకసాని బుధవారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధిపై, దేశ విదేశాల నుంచి పర్యాటకుల్ని ఆకర్షించేందుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారన్నారు. పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తే, ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందనే ఉద్దేశంతో పర్యాటక రంగాన్ని పారిశ్రామిక రంగంగా గుర్తిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారన్నారు. బాపట్లలోని సూర్యలంక బీచ్‌ని విశాఖ బీచ్ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు అనేక ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామన్నారు.. బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ సూర్యలంక బీచ్ అభివృద్ధి కోసం కొన్ని సూచనలను మా దృష్టికి తీసుకుని వచ్చారు. పర్యాటక అభివృద్ధి సంస్థ తరఫున సూర్యలంక బీచ్‌ని రాష్ట్రంలో అగ్రగామి బీచ్‌గా తయారు చేసేందుకు కృషి చేస్తాం. ఈ రంగాన్ని మరింతగా అభివృద్ధి చేస్తూ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పన ధ్యేయంగా సరికొత్త ప్రణాళికలు రూపొందిస్తున్నాం. అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుని ఆంధ్రప్రదేశ్ పర్యాటకానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకొస్తాం. రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో అత్యాధునిక సదుపాయాల కల్పనతో పాటు, సులభంగా అందుబాటులో ఉండే వసతి ఏర్పాట్లు చేస్తామన్నారు.

ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ సూర్యలంక బీచ్ అభివృద్ధి కోసం కొన్ని ప్రణాళికలను పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీకి అందజేశామని, సూర్యలంక అభివృద్ధికి కృషి చేస్తారని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక నాయకులు, రైల్వే బోర్డు సభ్యులు అంగిరేకుల వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# స్వర్ణాంధ్ర లక్ష్యంగా అంకితభావంతో పనిచేయాలి

- ప్రభుత్వ పాలసీలపై అవగాహన పెంచుకోవాలి
- వాటిని సమర్థవంతంగా అమలు చేయాలి
- క్లిష్టసమస్యల పరిష్కారానికి సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- కలెక్టర్ల సదస్సులో సీఎస్ నీరభ్‌కుమార్ ప్రసాద్

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన వివిధ పాలసీలపై జిల్లాల కలెక్టర్లు అవగాహన పెంచుకుని వాటిని సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) నీరబ్‌కుమార్ ప్రసాద్ పిలుపు ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో బుధవారం జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో సీఎస్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర - 2047 లక్ష్యాలను సాధించడం ద్వారా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు ఈ రెండో విడత కలెక్టర్ల సమావేశం ఎంతగానో దోహదపడనుందన్నారు. గతంలో జరిగిన తొలి కలెక్టర్ల సమావేశంలో ఎన్నో క్లిష్టమైన సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేయడంతో పాటు మంచి సూచనలు, సలహాలు, ఆదేశాలను జారీచేశారని తెలిపారు. స్వర్ణాంధ్ర - 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించేందుకు, ఉచిత ఇసుక పంపిణీకి, 15 శాతం జీఎస్డీపీ లక్ష్య సాధనకు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకు, వృత్తి నైపుణ్యం పెంపు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ప్రక్రియను వేగవంతం



చేసేందుకు, గవర్నెన్సులో డ్రోన్స్ ఆధారిత అప్లికేషన్ల వినియోగాన్ని పెంచేందుకు, కోతల్లేని విద్యుత్ సరఫరాకు, ప్రజల ఆరోగ్య పరిస్థితులను మెరుగుపర్చడం, బాల్య వివాహాల నియంత్రణ, తదితర అంశాలపై ముఖ్యమంత్రి తగు ఆదేశాలు జారీ చేశారన్నారు. గత ఆరు నెలల్లో జరిగిన అభివృద్ధి, గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలు, వాటి ఫలితాలను ఈ సమావేశంలో సమీక్షించుకుందామన్నారు. వీటితో పాటు స్వర్ణాంధ్ర పది మార్గదర్శకాలు, ప్రజా సమస్యల పరిష్కార ప్రగతి, రియల్ టైమ్ గవర్నెన్స్, వాట్సాప్ గవర్నెన్, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, 4 పీ - పబ్లిక్, పీపుల్, ప్రైవేట్, పార్టిసిపేషన్, గుంతల రహిత రహదారులు, తదితర అంశాలతో పలు శాఖలకు చెందిన పలు విషయాలపై చర్చ జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్య కాలంలో రూపొందించిన పలు పాలసీలపై జిల్లా కలెక్టర్లు సమగ్రమైన అవగాహన ఏర్పర్చుకుని, వాటిని విజయవంతంగా అమలు చేసే అంశంపై దృష్టి సారించాలని పిలుపు ఇచ్చారు. అమరావతి అభివృద్ధి పనులు, పోలవరం ప్రాజెక్టు పనులు పునఃప్రారంభం, తదితర అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజల నుండి పెద్ద ఎత్తున వినతులు అందుతున్నాయి, వాటిలో చాలా వరకు పెండింగ్‌లో ఉండిపోతున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రజా సమస్యల పరిష్కారంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. రెవెన్యూ, పోలీస్, పంచాయితీ రాజ్, మున్సిపాలిటీ, తదితర శాఖల పని విధానాన్ని జిల్లా యంత్రాగం ఎంతో మెరుగుపర్చాల్సి ఉందన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా ఉంటూ ఎంతో ప్రముఖమైన పాత్రను జిల్లా స్థాయిలో కలెక్టర్లు పోషించాల్సి ఉంది. అందుకు తగ్గట్టుగా కలెక్టర్లు మరింత ఉత్సాహంగా, సమర్థవంతంగా పనిచేయాలి. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు జిల్లా కలెక్టర్లు అందరూ అంకిత భావంతో తమ విధులను నిర్వహించాలి. ప్రభుత్వానికి మంచి పేరుతేవాలని సీఎస్ నీరభ్‌కుమార్ పిలుపు ఇచ్చారు.

## సీఎం చంద్రబాబు నేతృత్వంలో అభివృద్ధి పరుగులు

- కలెక్టర్ల సదస్సులో ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ జయలక్ష్మి

అమరావతి (చైతన్యరథం): సీఎం చంద్రబాబు విజనరీ, సమర్థ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందనడంలో ఎటువంటి సందేహం లేదని ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ జి. జయలక్ష్మి ఉద్ఘాటించారు. బుధవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కలెక్టర్ల సదస్సులో ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 2వ సారి జరుగుతున్న జిల్లా కలెక్టర్ల సమావేశానికి హాజరైన మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, ప్రిన్సిపల్ సెక్రటరీలు, కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులకు స్వాగతం పలుకుతున్నానన్నారు. ఈ ఏడాది ఆగస్టులో మొదటిసారి కలెక్టర్ల సమావేశం జరిగింది. ఆ సమావేశంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. విజనరీ, డైనమిక్ లీడర్ ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్వర్యంలో జరుగుతున్న ఈ సమావేశంలో స్వర్ణాంధ్ర- 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాల సాధనకు అవసరమైన దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిపారు.



## వాట్సాప్ ద్వారా పౌర సేవలు

- కలెక్టర్ల సదస్సులో డ్రోన్ కార్పొరేషన్ చైర్మన్ దినేష్ కుమార్



అమరావతి (చైతన్యరథం): వాట్సాప్ ద్వారా ప్రజలకు పలు సేవలు అందించవచ్చని రాష్ట్ర డ్రోన్ కార్పొరేషన్ చైర్మన్ దినేష్ కుమార్ అన్నారు. బుధవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కలెక్టర్ల సదస్సులో ఆయన మాట్లాడుతూ ఇన్నాళ్లు సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది.. సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం స్మార్ట్ గవర్నెన్స్‌లో భాగంగా వర్చువల్‌గా సేవలందించేందుకు సిద్ధంగా ఉంది.. ఇందులో భాగంగానే వాట్సాప్ ద్వారా ప్రజలకు సేవలందించేందుకు మెటాతో ఈ ఏడాది అక్టోబర్ 22న ఒప్పందం కుదుర్చుకుందని తెలిపారు. వాట్సాప్ ద్వారా ప్రజలకు ఏ విధంగా సేవలందించగలుగుతాం, మెటాతో ఏఐ నైపుణ్యాల పెంపుపై యోచిస్తున్నాం. దేశంలో ప్రస్తుతం 59 కోట్ల మంది వాట్సాప్ వాడుతున్నారు. రోజూ ఒక్కొక్కరు సగటున 30 సార్లు వాట్సాప్‌ను సెల్ ఫోన్‌లో తెరుస్తున్నారు. ఎక్కువ మంది, ఎక్కువ సమయం వినియోగిస్తున్న తరుణంలో వాట్సాప్ ద్వారా విరివిగా సేవలందించవచ్చు. అత్యవసర సమయంలో ప్రజలను అప్రమత్తం చేయడం, మౌలిక వసతులు కల్పించే ప్రాంతంలో స్థానిక ప్రజలకు సమాచారం పంపడం, ఈ క్రాప్ లో నమోదైన రైతులు ఏ సమయంలో ఏ మందులు వాడాలనే దానిపై కూడా సమాచారం అందించవచ్చు. పంట ఉత్పత్తులను విక్రయించేందుకు మార్కెటింగ్‌కు సంబంధించి సమాచారాన్ని ముందే అందించడం ద్వారా రైతులను అప్రమత్తం చేయొచ్చు. వాట్సాప్ ద్వారానే సులభంగా పన్ను చెల్లింపులు చేయొచ్చు. వాట్సాప్ ద్వారా దేవాదాయ, రెవెన్యూ, మున్సిపల్ శాఖలకు సంబంధించిన పలు సేవలను అందించవచ్చు. మొదటి దశలో వాట్సాప్ ద్వారా 100 నుండి 150 సేవలను అందుబాటులోకి తీసుకురానున్నాం. ఆదాయ, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, క్యాస్ట్, స్టడీ సర్టిఫికెట్‌లను వాట్సాప్ ద్వారా ప్రజలకు అందించ వచ్చని దినేష్ కుమార్ తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యత

- కలెక్టర్ల సదస్సులో వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్



అమరావతి (చైతన్యరథం): రాబోయే ఐదేళ్లలో ప్రకృతి వ్యవసాయానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బీ రాజశేఖర్ తెలిపారు. బుధవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కలెక్టర్ల సదస్సులో ఆయన మాట్లాడుతూ గత కలెక్టర్ల సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న చర్యలు, ముఖ్యమంత్రి చేసిన సమీక్షలు, రాష్ట్రంలో వ్యవసాయ రంగం పరిస్థితిని వివరించారు. పంట ఉత్పాదకత, ఉత్పత్తిని మెరుగుపరచడంపై దృష్టి పెట్టడంతో 15 శాతం వృద్ధి రేటును సాధించామని తెలిపారు. పీఎంఎఫ్‌బీవై కింద కేంద్ర ప్రభుత్వం అందించే బీమాపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పీఎంఎఫ్‌బీవై కింద 2024-25 బడ్జెట్‌లో రూ.1,023 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. పొలాల్లో పురుగు మందుల పిచికారీ, ఎరువుల వాడకానికి డ్రోన్‌లను విస్తృతంగా వినియోగించాలన్నారు. ఆ విషయంపై గుంటూరు, కర్నూలు, రాజమండ్రి, వైజాగ్, అమలాపురంలో ప్రాంతీయ స్థాయి సమావేశాలు నిర్వహించగా ఆయా జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారని తెలిపారు. వ్యవసాయరంగంలో అగ్రి డీప్ టెక్నాలజీ వినియోగం.. కౌలు రైతులకు మరింత మంచి చేకూర్చేలా, అందరి సలహాలు, సూచనలు స్వీకరించి నూతన కౌలు రైతు చట్టం అమలు చేయాలన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా 28,754 గ్రామాల్లో పర్యటించి 9.44 లక్షల మంది రైతులతో ఇంటరాక్ట్ అయ్యాం. రెండు విడతల్లో 1.85 లక్షల మంది రైతులకు రూ.284.56 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ కింద విడుదల చేశాం. 5072 క్వింటాళ్ల విత్తనాలను 1.97 లక్షల మందికి 80 శాతం సబ్సిడీతో అందించాం. జరిగింది. 9.10 లక్షల సీసీఆర్సీ కార్డులు మంజూరు చేయడం ద్వారా 2024 -25 సంవత్సరానికిగాను కౌలు రైతులు రూ.2848.77 కోట్లు పొందేందుకు అర్హత సాధించారని తెలిపారు.

## స్వర్ణాంధ్ర సాధనకు 15 శాతం వార్షిక వృద్ధి తప్పనిసరి

- కలెక్టర్ల సదస్సులో ప్రణాళిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్

అమరావతి(చైతన్యరథం): స్వర్ణాంధ్ర-2047 లక్ష్యసాధనకు 15 శాతం వార్షిక వృద్ధి సాధించడం తప్పనిసరి.. అవసరమైన వృద్ధికి మార్గం సుగమం చేస్తూ ప్రభుత్వం వివిధ విధానాలను అమలు చేస్తోంది.. వాటిని జిల్లాల్లో కలెక్టర్లు సమర్థవంతంగా అమలు చేయాలని ప్రణాళిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్ పిలుపు ఇచ్చారు. సచివాలయంలో బుధవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కలెక్టర్ల సదస్సులో పీయూష్ కుమార్ మాట్లాడుతూ గత కలెక్టర్ల సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, స్వర్ణాంధ్ర - 2047.. మూడు అంశాలపై ఈ సమావేశంలో వివరంగా చర్చిద్దామన్నారు. జీరో పావర్టీ, పి-4 మోడల్, డెమోగ్రాఫిక్ మేనేజ్‌మెంట్ తదతర అంశాలపై తీసుకున్న చర్యల గురించి వివరించారు. రాష్ట్ర జనాభాలో 4 శాతం మంది అంటే 22 లక్షల మంది దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు. నీతిఆయోగ్ మార్గదర్శకాల ప్రకారం పేదల అభ్యున్నతికి తగు చర్యలు తీసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. పి-4 మోడల్‌తో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. డెమోగ్రాఫిక్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీని రూపొందించేందుకు సంబంధిత శాఖల సహకారంతో చర్యలు తీసుకుంటున్నాం. జీఎస్డీపీ 2014-19 మధ్యకాలంలో 13.50 శాతం ఉంటే.. 2019-24 మధ్య కోవిడ్, ఇతర సమస్యల వల్ల అది 10.59 శాతానికి పడిపోయింది. స్వర్ణాంధ్ర-2047 లక్ష్యసాధనకు 15 శాతం వార్షిక వృద్ధి సాధించడం తప్పనిసరి. నియోజకవర్గ స్థాయిలో ఐదేళ్ల విజన్ యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేయడానికి పలు పాలసీలను ప్రభుత్వం రూపొందిస్తోంది. స్వర్ణాంధ్ర- 2047 విజన్ పర్యవేక్షణకు జిల్లా అధికారులకు తగిన విధంగా ప్రభుత్వం మార్గదర్శకత్వం చేస్తుంది. వేగవంతమైన సమ్మిళిత వృద్ధిని ప్రోత్సహించే ప్రాజెక్టులను గుర్తించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. జిల్లాల్లో ఏర్పాటు చేయబోయే విజన్ మేనేజ్‌మెంట్ యూనిట్లు (వీఎంయూ)లు విజన్ ప్లాన్‌లను విజయవంతంగా పర్యవేక్షించడంలో కీలకపాత్ర పోషిస్తాయి. విజన్ ప్లాన్‌లపై చర్చ, మార్గదర్శకత్వం కోసం శాఖల వారీగా అకడమిక్ నిపుణుల బృందాలను నియమించి జిల్లా స్థాయిలో వర్క్ షాపులను నిర్వహించేందుకు ప్రతిపాదనలు రూపొందించామని ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్ తెలిపారు.



## విశాఖ సెంట్రల్ పార్క్‌లో అందుబాటులోకి మ్యూజికల్ ఫౌంటెన్ !

● మరింత ఆహ్లాదాన్ని కలిగించేలా పార్క్‌ను అభివృద్ధి చేస్తాం : ప్రణవ్ గోపాల్



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖ సెంట్రల్ పార్క్‌ను మరింత ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చూస్తామని వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్, ఎమ్మెల్యే వంశీ కృష్ణశ్రీనివాస్ వ్యాఖ్యానించారు. బుధవారం ఉదయం ఆర్టీసీ కాంప్లెక్ ఎదురుగా ఉన్న విశాఖ సెంట్రల్ పార్క్‌ను కమిషనర్ విశ్వనాథన్, ఇతర విభాగాల అధికారులు, సిబ్బందితో కలిసి సందర్శించారు. పార్క్‌లో ఉన్న వాకర్స్‌తో మాట్లాడి అక్కడ ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పార్క్ అంత పరిశీలించారు. అనంతరం వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ అతి త్వరలో పార్క్‌లో మ్యూజికల్ ఫౌంటెన్‌ను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. పార్క్‌కి పిల్లల కోసం క్రీడ పరికరాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఓపెన్ జిమ్ పరికరాలు మరమత్తులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం పార్క్ ఆవరణలో దివిస్ సంస్థ సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన రక్షిత మంచినీటి ప్లాంట్‌ను ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ కమిషనర్ విశ్వనాథన్‌తో కలిసి ప్రణవ్ గోపాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీతం భవాని శంకర్, డిఎఫ్‌ఓ, శివాని, సిబ్బంది, కూటమి పార్టీలకు చెందిన నాయకులు వానపల్లి గాయత్రి, ఫణి కుమారి, మహేష్ యాదవ్, నక్కా కనకరాజు, బాయిన సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## 60 శాతం రాయితీపై ట్రైకార్ రుణాలు : శ్రీనివాసులు

పాడేరు (చైతన్యరథం): గిరిజనులకు స్వయం ఉపాధి పథకాలు అందించేందుకు 60 శాతం రాయితీపై రుణాలు మంజూరు చేయనున్నట్లు ట్రైకార్ ఛైర్మన్ శ్రీనివాసులు చెప్పారు. గిరిజనుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. జాతీయ గిరిజన ఆర్థికాభివృద్ధి సంస్థ ద్వారా గిరిజనులకు 54 యూనిట్లు మంజూరు చేయడానికి రూ.7 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ... ఇక్కడి రైతులు మైదాన ప్రాంతం నుంచి యంత్రాలను తెచ్చుకుని వ్యవసాయం చేస్తున్నారన్నారు. ట్రైకార్ నుంచి గిరిజన రైతులకు వ్యవసాయ యంత్రాలు మంజూరు చేయాలని కోరారు. ఏజెన్సీలో పిపళ్ళ సాగును ప్రోత్సహించాలని గతంలో మంజూరు చేసిన యూనిట్లపై సమీక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్డీయే కూటమి నేతలు పాల్గొన్నారు.

## రేపటి నుంచి ఏజెన్సీ ప్రాంతాల్లో రెవెన్యూ సదస్సులు

రంపచోడవరం (చైతన్యరథం): ఏజెన్సీ ప్రాంతంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 13నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం పేర్కొన్నారు. స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో పీవో సింహాచలం, సబ్ కలెక్టర్ కల్పశ్రీ రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పీవో మాట్లాడుతూ భూముల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందన్నారు. సబ్ కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడుతూ సదస్సులు నిర్వహించే గ్రామాల్లో రెండు రోజుల ముందుగానే దండోరా వేసి సమాచారం అందించాలని తహసీల్దార్లను, రెవెన్యూ సిబ్బంది ఆదేశించారు. తహసీల్దార్లు రామకృష్ణ, శ్రీనివాసరావు, సత్యనారాయణ, సూర్యనారాయణ, బాలాజీ, డీటీలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, మండల, సచివాలయ సర్వేయర్లు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## మన్యంలో తగ్గుతున్న ఉష్ణోగ్రతలు... అరకులో 15.4 డిగ్రీల నమోదు



మన్యం (చైతన్యరథం): మన్యం జిల్లాలో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడుతున్నాయి. అనంతగిరి, అరకులోయల్లో 15.8, చింతపల్లిలో 15.4, డుంబ్రిగుడలో 16.1, జి. మాడుగులలో 13.2, గూడెంకొత్తవీధిలో 16.2, హుకుంపేటలో 16.3, కొయ్యూరులో 18.3. ముంచంగిపుట్టులో 16.9, పెదబయలులో 16.6 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్టు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి తెలిపారు.

## ఓబీసీ జాబితాలో చేర్చండి... కేంద్రమంత్రికి టీడీపీ నేతల వినతి



పలాస (చైతన్యరథం): ఉత్తరాంధ్రలోని తూర్పు కాపు, కళింగ వైశ్య, శిష్టకరణ, సోండి, అరవ సామాజిక వర్గాలకు చెందినవారిని ఓబీసీ జాబితాలో చేర్చాలని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు కోరారు. ఈ మేరకు ఢిల్లీలో మంగళవారం ఆయన కేంద్ర మంత్రి వీరేంద్రకుమార్‌ను విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామ్మోహన్నాయుడు మాట్లాడుతూ దీనిపై గత పదేళ్లుగా పోరాడుతున్నామని, త్వరితగతిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

**పూండి రైల్వే స్టేషన్లో వసతులు కల్పించాలి..**

వజ్రపుకొత్తూరు మండలం పూండి రైల్వే స్టేషన్లో మౌలిక వసతులు కల్పించాలని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్ను పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కోరారు. కేంద్ర మంత్రి రామ్మోహన్నాయుడితో పాటు ఢిల్లీలో ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. కొవిడ్ ముందు పూండిలో విశాఖ, ప్రశాంతి వంటి ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలిపేవారని గుర్తు చేశారు. వాటిని పునరుద్ధరించాలని, నత్తనడకన సాగుతున్న బెండిగేటు పైవంతెన పనులు వేగవంతం చేయాలని వివరించారు. వారి వెంట రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు ఉన్నారు.



ఇర్లపల్లి ప్రభుత్వ బాలికల పాఠశాలను ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ ఆకస్మికంగా పరిశీలించారు. బుధవారం రంపచోడవరం మండలం, ఇర్లపల్లి ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాల సాధారణ పరిశీలనలో భాగంగా పాఠశాల రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా స్కూల్‌లో వారికి అందుతున్న విద్యా విధానంపై విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులంతా మంచి లక్ష్యంతో చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలనే లక్ష్యంతో చదువుకోవాలని ఎమ్మెల్యే శిరీష సూచించారు. అనంతరం పాఠశాల వంటశాలను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు.

## ప్రతి గ్రామానికీ రహదారి సౌకర్యం



కురుపాం (చైతన్యరథం): నియోజకవర్గంలో ప్రతి గ్రామానికీ పక్కా రహదారి సౌకర్యం కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని కురుపాం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. మండలంలోని రామభద్రపురం, అల్లువాడ రహదారి పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. అనంతరం ఉలిపిరి, చోళ్లపథం గ్రామ సచివాలయాల భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ... నియోజకవర్గంలో ప్రతి గ్రామానికీ పక్కా రహదారి నిర్మాణం చేపట్టాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఉందన్నారు. టీడీపీ మండల కన్వీనర్ ఉదయశేఖర్ పాత్రుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీరేశ్ చంద్రదేవ్, జి.సుదర్శనరావు, రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు, కురుపాం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి కె.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పనిచేయాలి : కళా



గిరివిడి (చైతన్యరథం): ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి పనులు, పనితీరును ప్రజల్లో విస్తృతంగా తీసుకువెళ్లాలని చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు కోరారు. మంగళవారం రాత్రి నియోజకవర్గంలోని టీడీపీ, జనసేన పార్టీల ముఖ్యనేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోటుబడ్జెట్ ఉన్నా రాజీ పడకుండా సంక్షేమ పథకాలు అమలుచేస్తోందని తెలిపారు. రెండు పార్టీల నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం కొరవడకూడదన్నారు. పార్టీ సభ్యత్వాలపై కూడా పూర్తిగా దృష్టిసారించాలని కోరారు. ఎవరికి ఏ సమస్య ఉన్నా తాను అందుబాటులో ఉండానని చెప్పారు

## ఈ నెల 14న సాగునీటి సంఘాలకు ఎన్నికలు



శ్రీకాకుళం జిల్లాలో ఈనెల 14న సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. జిల్లా వ్యాప్తంగా 344 సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఎన్నికల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి మండలాల వారీగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఓటుహక్కు ఉన్న ప్రతిరైతు ఎన్నికల్లో పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నారు. ఏదైనా ఒక గుర్తింపు ఉంటేనే ఓటు వేసేందుకు అనుమతి ఇస్తారు. తొలుత ఏకగ్రీవానికి ప్రాధాన్యం ఇస్తారు. లేకుంటే చేతులెత్తే విధానం అమలు చేస్తారు. చివరిగా రహస్య ఓటింగ్ నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటారు. 2015లో ఈ ఎన్నికలు జరిగాయి. అనంతరం వచ్చిన వైకాపా ప్రభుత్వం వీటిని గాలికొదిలేసింది.

# ఆరు నెలల్లోనే అభివృద్ధికి బాటలు: చీఫ్ విప్ జీవీ



వినుకొండ (చైతన్యరథం): రాష్ట్రంలో ఐదేళ్ల వైసీపీ అరాచకం స్థానంలో కూటమి ప్రభుత్వం వచ్చిన 6 నెలల్లోనే ప్రజలు అభివృద్ధి బాటలు చూస్తున్నారని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే ఆంజనేయులు అన్నారు. నాడు నేడు ఇదే బడ్జెట్ ఇదే వనరులున్నా కూటమి ప్రభుత్వం చేస్తున్న ఇదే అభివృద్ధిని జగన్ ఎందుకు ఎందుకు చేయలేక పోయారో చెప్పగలరా అని ప్రశ్నలు సంధించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 6 నెలలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా బుధవారం మీడియాతో మాట్లాడారు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ. ఈ సందర్భంగానే వైకాపా, జగన్ తీరుపై నిప్పులు చెరిగిన జీవీ కూటమి అభివృద్ధి బాట చూస్తున్న ప్రజలు జగన్ పోరుబాటను పట్టించుకునే పరిస్థితుల్లో లేరని ఎద్దేవా చేశారు. వైసీపీ అరాచకాలు, గంజాయి, గుట్కా వద్దని ప్రజలే ఛీకొట్టిన విషయం జగన్ గుర్తుంచుకోవాలని ఇకనైనా తీరు మార్చుకుంటే మేలని హితవు పలికారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు తిరిగి ప్రాణం పోశారన్నారు. స్వల్ప వ్యవధిలోనే పోలవరానికి రూ.12వేల కోట్లు, అమరావతి రూ.15వేల కోట్ల కేంద్రం సాయం సాధించడాన్ని కూటమి ప్రభుత్వం విజయంగా అభివర్ణించారు. ఇంటింటికీ రెట్టింపు సంక్షేమం, 1వ తేదీనే జీతాలతో ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనుదార్లు అందరు సంతృప్తితో ఉన్నారని తెలిపారు. అందుకు పూర్తి విరుద్ధంగా సాగిన జగన్ పాలనలో అప్పులు, హత్యలు తప్ప అయిదేళ్లలో రాష్ట్రానికి చేసింది గుండు సున్న అని చురకలు వేశారు జీవీ. జగన్ పెంచిన ఆ రౌడీయిజం, గూండాయిజాన్ని అణిచి వేయడంతో పాటు గంజాయి, గుట్కాలు అమ్మాలంటే భయపడేలా తీసుకొచ్చామన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధికి కేరాఫ్‌గా ఆంధ్రప్రదేశ్ మారిందన్న జీవీ సీఎం చంద్రబాబు సహకారంతో డిప్యూటీ సీఎం పవన్ గ్రామాలకు రూ.4,500 కోట్లు విడుదల చేసి ఒకేసారి 30 వేలకుపైగా పనులు చేపట్టడం కొత్త చరిత్ర అన్నారు. గత ప్రభుత్వం అన్న క్యాంటీన్లు మూసేసి పేదవారి నోట్లో మట్టికొట్టిందని, కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా 198 అన్న క్యాంటీన్లను పునరుద్ధరించామని తెలిపారు. దీపం పథకం కింద 50 లక్షలమందికి లబ్ధి చేకూర్చి ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. ఐదేళ్లలో ఎక్కడా కొత్త రోడ్లు వేయలేదని, ఉన్న రోడ్లకు గుంతలు పెట్టారని, గుంతలు కూడా పూడ్చలేని దద్దమ్మ ప్రభుత్వాన్ని చూశామన్నారు. నేడు గుంతలను పూడుస్తున్న సమర్థమైన ప్రభుత్వాన్ని కూడా చూస్తున్నారన్నారు. సంక్రాంతి నాటికి ప్రతి గుంతను పూడ్చాలనే లక్ష్యంతో ముందుకెళు తున్నామన్నారు. 16,437 పోస్టులతో మెగా డీఎస్సీ, పోలీస్ శాఖలో 6,100 ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకున్న విషయం గుర్తు చేశారు. లక్షలాది కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయని, మంత్రి లోకేష్ విదేశాలకు వెళ్లి అనేక కంపెనీలతో సంప్రదింపులు జరిపి పెట్టుబడులు తీసుకొస్తున్నారని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రానికి 4 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, భవిష్యత్తులో లక్షల కోట్ల పెట్టుబడులు రాబోతున్నాయని పేర్కొన్నారు. ఈ నెల 14న శివశక్తి ఫౌండేషన్ ద్వారా ఉదయం 9.45 గంటలకు గంగినేని ఫంక్షన్ హాల్‌లో ఇంటర్ విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రముఖ లీడ్ ఇండియా శిక్షకులు కేవీ ప్రదీప్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించామన్నారు.. దానికి ప్రతి పిల్లవాడు హాజరయ్యేలా తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలని కోరారు.

# 'తుస్సు' మన్న జగన్ ఉద్యమబాట : మోహనకృష్ణ



గుంటూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ప్రజల్లో ఎన్నడూ చూడని వ్యతిరేకత కనపడుతుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ వాగ్దానాలు గాలికిపోయాయని, ఈ ప్రభుత్వంలో వ్యవస్థలన్నీ నీరుపోయాయని, విద్యుత్ ఛార్జీల పెంపు, ధాన్యం సేకరణలో దళారుల రాజ్యం, మద్దతు ధర దక్కకపోవడం, ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశాలు వంటి సమస్యలపై ఈ బుధవారం నుంచి ఉద్యమబాట పట్టే కార్యక్రమాలకు వైసీపీ నాయకుడు జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపుకు ప్రజల నుంచే కాకుండా సొంత పార్టీ నేతల నుంచి ఎటువంటి స్పందన లేదని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. జగన్‌కు ఉద్యమ బాటపట్టే అర్హత ఉందా? అని సామాన్యుడితో పాటు సొంత పార్టీ నేతలే ప్రశ్నిస్తున్నారని, అలాంటి వ్యక్తి కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తూ ఉద్యమాలు చేస్తామంటూ భయలుదేరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఐదేళ్ల పాటు ఏం ఉద్ధరించారని ఉద్యమం పేరుతో రోడ్డెక్కుతున్నారో చెప్పాలని నిలదీశారు. ఈ మేరకు బుధవారం మన్నవ మోహనకృష్ణ మీడియాతో మాట్లాడుతూ... వైసీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం ఇచ్చిన హామీలు ఏవిధంగా గాలికి పోయాయో ప్రజలకు తెలుసునని, కాబట్టే మొన్నటి ఎన్నికల్లో ప్రజలు 11 సీట్లకే పరిమితం చేయడం జరిగిందన్నారు. జగన్ ఇచ్చిన హామీల్లో ఏ హామీ అమలు చేశారో సూటీగా చెప్పాలన్నారు. "మద్యపాన నిషేధం చేశారా? సీపీఎస్ రద్దు చేశారా? పోలవరం పూర్తి చేశారా? రోడ్లు వేశారా? కనీసం గుంతలైనా పూడ్చారా? ముఖ్యమైన హామీలను పక్కన పెట్టి హామీలు అన్ని అమలు చేశాం అంటూ అడ్డంగా అబద్ధాలు చెప్పడానికి సిగ్గు అనిపించడం లేదా? రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేశారు. శాంతిభద్రతలను గాలికొదిలేశారు, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి లాఠీలతో కుళ్ళ బొడిపించారు. ఇసుకను, మట్టిని బొక్కేశారు. పన్నుల భారంతో ప్రజలను పీల్చి పిప్పి చేశారు. సంపద సృష్టించకుండా, రాష్ట్రం నెత్తిన పది లక్షల కోట్ల అప్పుల కుంపటి పెట్టారు. దేశంలోనే ఎక్కడాలేని విధంగా ఐదేళ్లలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన జగన్... తాను పైసా పెంచలేదని, చంద్రబాబు సీఎం అయ్యాక మళ్లీ బాదుడే బాదుడు మొదలుపెట్టారని అబద్ధాలకు తెగబడ్డాడు. సిగ్గు లేకుండా తన పాపాలను కూటమి ప్రభుత్వానికి చుట్టాలని ఆందోళనకు సిద్ధం కావడం దారుణం. ప్రజలకు ఐదేళ్లలో మీరు చేసిన మంచి ఏమిటి? చెత్త పన్ను, ఆర్టీసీ ఛార్జీల పెంపు, ఏటా ఆస్తి పన్నులు పెంపు, ఉచిత ఇసుక విధానం రద్దు, పేదలకిచ్చే కిలో కందిపప్పులో కోత పెట్టడమా? ఇష్టాను సారం మద్యం ధరలు పెంచడమా? అవినీతితో రాష్ట్రాన్ని లూటీ చేయడమా మంచి పాలన అంటే? దౌర్జన్యాలు, దోపిడీలు, అక్రమాలు, నిర్బంధాలు, దమనకాండలు, బెదిరించి ఆస్తులు గుంజుకోవడమా? ఐదేళ్ల పాలనలో చేయాల్సిన అరచకాలన్నీ చేసి, రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి మేం మంచి చేశాం అని జగన్ పదేపదే చెప్పడం దుర్మార్గమని మోహనకృష్ణ మండిపడ్డారు.

# కూటమి పాలనలో ప్రజలకు స్వేచ్ఛ : డేగల



గుంటూరు (చైతన్యరథం): వైసీపీ పాలనలో రాష్ట్ర ప్రజలు స్వేచ్ఛ స్వతంత్రాలను పోగొట్టుకున్నారని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ డేగల ప్రభాకర్ ఆరోపించారు. బుధవారం అర్బన్ టీడీపీ కార్యాలయంలో ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడారు. గడిచిన 6 నెలల నుంచి ప్రజలు స్వేచ్ఛ స్వతంత్రాలను అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఆరు నెలల్లో ప్రజలు తమ సమస్యలను ప్రజాస్వామ్యబద్ధంగా ప్రభుత్వానికి చెప్పుకుంటున్నారన్నారు. సంక్షేమం విషయంలో వైసీపీ ప్రభుత్వానికి టీడీపీ ప్రభుత్వానికి నక్కకి, నాగలోకానికి ఉన్నంత తేడా ఉందంటూ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సహకరించకపోయినా ఎక్కడా ప్రజా సంక్షేమానికి ఇబ్బంది కలగకుండా చూస్తున్నామని పేర్కొన్నారు. అన్ని వర్గాల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. జగన్ రెడ్డి తను చేసిన అక్రమాలను,కుంభకోణాల నుంచి దృష్టి మళ్లించడానికి కూటమి ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని మండిపడ్డారు. జగన్ నోరు తెరిస్తే అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

# భూ సమస్యలను పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు : వెనిగండ్ల రాము

◆ ప్రజలకు మంచి చేసేందుకే సీఎం చంద్రబాబు ప్రాధాన్యత



గుడివాడ (చైతన్యరథం): గ్రామాల్లో నెలకొన్న భూముల సమస్యలను పరిష్కారానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని.. ప్రజలకు మంచి చేసేందుకే సీఎం చంద్రబాబు ప్రాధాన్యత ఇస్తున్నారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. నందివాడ మండలం పోలుకొండ గ్రామంలో బుధవారం జరిగిన రెవెన్యూ సదస్సులో కూటమి నాయకులు.. అధికార యంత్రాంగంతో కలిసి ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులు మరియు ప్రజల నుండి స్వీకరించిన భూ సమస్యల అర్జీలను ఎమ్మెల్యే రాము పరిశీలించారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ... వైసీపీ పరిపాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడుస్తుందని.. రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజల సమస్యలు పరిష్కారం ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సుల రూపంలో ప్రభుత్వం ప్రజల కోసం ఒక మంచి కార్యక్రమం రూపొందించిందన్నారు. ఏపీలో ప్రజలకు ఉన్న ప్రధాన సమస్యల్లో భూ సమస్యని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం కొన్ని కార్యక్రమాలను వాళ్ల స్వలాభం కోసమే చేసుకున్నారని విమర్శించారు. భూ హక్కుదారులకు పూర్తి హక్కులు కల్పించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే రాము అన్నారు. రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు,గ్రామ పార్టీ అధ్యక్షుడు కుర్మా శ్రీనివాసరావు, సర్పంచ్ మానేపల్లి ఝాన్సీ కుమారి, తాసిల్దార్ గురుమూర్తి రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ కిరణ్, మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటరావు, ఆర్.ఐ. గణేష్, సర్పంచ్ సుబ్బారావు,మండల పార్టీ నాయకులు లక్ష్మీ వరపు శ్రీనివాసరావు,అరికపూడి రామశాస్త్రి, ఉప్పల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి

◆పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే బొండా శ్రీకారం



విజయవాడ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి సాధ్యమని, త్వరలో నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలుపుతామని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని 61వ డివిజన్ పాయకపురం పార్క్ దగ్గర సుమారు రూ.12.35 కోట్ల రూపాయల వ్యయంతో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ టాయిలెట్లను ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు శంకుస్థాపన చేసి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ... టీడీపీ హయాంలో నియోజకవర్గాన్ని స్మార్ట్ సిటీగా అత్యాధునిక హంగులతో ప్రజలకు అందుబాటులో ఏసీ పబ్లిక్ టాయిలెట్స్‌లను ఏర్పాటు చేశామని, వచ్చిన స్మార్ట్ పబ్లిక్ టాయిలెట్లను నగరంలోని రద్దీగా ఉండే ప్రదేశాలలో, పిల్లలు, మహిళలు వాకింగ్ చేసే పార్కులలో ఏర్పాటు చేయడం వల్ల వారికి ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్లలో మురుగు డ్రైన్లను, పార్కుల అభివృద్ధిని పట్టించుకోలేదని, ఇటువంటి పార్కులు అభివృద్ధి చేయడం వల్ల మన శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయన్నారు. వ్యాయామం చేయడం, ప్రకృతిని ఆస్వాదించడం వల్ల మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు దాసరి దుర్గారావు (పెప్సీ), నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయశ్రీ, ఉమ్మడి రమాదేవి, ఆకుల సూర్యప్రకాష్, ఉమ్మడి వెంకటేశ్వరరావు, ఫణి కుమార్, నాగేశ్వరరావు, శివయ్య, గోపాల్, మధు బాబు, అన్నా బత్తుల శ్రీనివాస్, శివకుమారి తదితరులు పాల్గొన్నారు.



విజయవాడ పశ్చిమ నియోజకవర్గం స్థానిక నెహ్రూ బొమ్మ సెంటర్ వందు నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు సుకాసి సరిత, ప్రధాన కార్యదర్శి షేక్ నసీమా మరియు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వం (2024 - 2026) నమోదు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్ పాల్గొన్నారు.

# రెవిన్యూ సదస్సుల్లో భూ సమస్యలు పరిష్కరించుకోవాలి

◆ పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి సూచన

◆ ప్రజాపాలకుడు చంద్రబాబుకు మద్దతుగా నిలుద్దాం

◆ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన జగన్‌రెడ్డి



పుట్టపర్తి (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సుల్లో భూ సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి తెలిపారు. పుట్టపర్తి మండలం పెదపల్లి పంచాయతీలో బుధవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వంలో భూతగాదాలు తలెత్తాయని, అలాంటి వాటి పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టిందని తెలిపారు. వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయి ఉంటే మనందరి ఆస్తులపైన అప్పులు తెచ్చి మన ఆస్తులు మనకు లేకుండా చేసేవారని అన్నారు. వైసీపీ పాలనలో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌తో ప్రజలందరి ఆస్తులను బ్యాంకుల్లో పెట్టి రుణాలు తెచ్చేవారని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో సచివాలయంతో పాటు కొన్ని ప్రభుత్వ కార్యాలయాలపైన వైసిపి ప్రభుత్వం రుణాలు తీసుకున్న విషయాన్ని ప్రజలకు వివరించారు. టీడీపీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కాగానే జగన్ తీసుకొచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రెండో సంతకంతోనే రద్దు చేశారని అందుకు ముఖ్యమంత్రికి ప్రజల తరఫున ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వంలో అరాచకాల వల్ల ప్రతి గ్రామంలో భూ తగాదాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. రైతుల భూసమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ఎంతో మంచి ఉద్దేశ్యంతో రెవిన్యూ సదస్సులను నిర్వహిస్తోందని పేర్కొన్నారు. చాలా ఏళ్లుగా పంటల సాగు చేసుకుని పట్టాలు లేని వారికి సత్వరమే పట్టాలు ఇచ్చే విధంగా చూడాలని అధికారులను కోరారు. అసైన్డ్ భూములను ఎవరు అమ్ముకోవద్దని సూచించారు . పెద పల్లి లో చాలాకాలంగా ఇంటి పట్టాలు లేని వారికి త్వరగా ఇంటి పట్టాలు , అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలని ఎమ్మెల్యే నీ పలువురు కోరారు. అనంతరం రెవిన్యూ సదస్సులో ఎమ్మెల్యే , మాజీ మంత్రి, రెవిన్యూ అధికారులు రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంగ్లీ బాయ్ , టిడిపి నాయకులు శ్రీరాం నాయక్, బొమ్మయ్య శివప్ప పలువురు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి చంద్రబాబు కృషి: ఎమ్మెల్యే సింధూర రెడ్డి

కొత్తచెరువు (చైతన్యరథం): రైతు సంక్షేమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పాటుపడుతున్నారని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి అన్నారు. కొత్తచెరువు శివాలయం వద్ద బుధవారం ఎమ్మెల్యేతో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కలిసి తూము గేట్లను ఎత్తి ఆయకట్టుకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ రాయలసీమలో అతి పెద్దదైన బుక్కపట్నం చెరువు కింద సుమారు నాలుగు వేల ఎకరాలకు పైగా ఆయకట్టు సాగవుతుందని తెలిపారు. 2014లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుక్కపట్నం చెరువుకు మూడుసార్లు నీళ్లు ఇచ్చారని గుర్తు చేశారు. వైసీపీ పాలనలో చెరువులకు ఒక చుక్క నీరు కూడా ఇవ్వలేదని విమర్శించారు. మళ్ళీ 2024లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెరువులకు నీళ్లు ఇచ్చి రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకొని పంటలు పండించుకోవాలని కోరారు. చివరి ఆయకట్టు వరకు నీటిని అదేఅందే విధంగా చూడాలని ఇరిగేషన్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించేలా ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు . అనంతరం కొత్తచెరువు మరువ అజనేయ స్వామి ఆలయంలో పోతులకుంటకు చెందిన బాగారు రమేష్ కుమార్తె అనుష్ , హరీష్ వివాహానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు ఇరిగేషన్ డిఈ గంగాధర్, ఏఈ సుధాకర్‌రాజు జమునబాయి కురబ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు కొత్తచెరువు మండల రైతులు కోటమ్మ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కడప పట్టణాభివృద్ధే లక్ష్యం

◆ కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి స్పష్టీకరణ

◆ అట్టహాసంగా ప్రమాణస్వీకారం



కడప అర్బన్ (చైతన్యరథం): కడప పట్టణాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి స్పష్టం చేశారు. నగరంలోని ఆదిత్య కళ్యాణ మండపంలో బుధవారం రైల్వేకోదూరు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ ముక్కా రూపానందరెడ్డి కుడా చైర్మన్‌గా ప్రజాప్రతినిధుల సమక్షంలో అట్టహాసంగా ప్రమాణస్వీకారం చేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ రూపానందరెడ్డి చేత ప్రమాణం చేయించారు. అనంతరం జేసీ అదితిసింగ్ పూల మొక్కను అందజేసి ముక్కాను అభినందించారు ఈ సందర్భంగా రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి, రాష్ట్ర ఖాదీ బోర్డు చైర్మన్ కకె చౌదరి, అన్నమయ్య జిల్లా బీజేపీ అధ్యక్షుడు సాయిలోకేష్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎన్ గోవర్ధన్‌రెడ్డి, పలువురు నాయకులు, ప్రముఖులు, కార్యకర్తలు, అభిమానులు ముక్కా రూపానందరెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రూపానందరెడ్డి మాట్లాడుతూ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కడప పట్టణాభివృద్ధి సంస్థ అభివృద్ధికి శక్తివంచన లేకుండా చిత్తశుద్ధితో కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు రూపానందరెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి, కుమారుడు ముక్కా సాయివికాస్‌రెడ్డి సాదరంగా ఆహ్వానం పలికారు.



## సకాలంలో చెరువులకు సాగునీరందిస్తాం

◆ శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ స్పష్టీకరణ

శింగనమల (చైతన్యరథం): పుట్లూరు మండలం, చింతకుంట గ్రామ సమీపంలోని 14.7 కిఎం దగ్గర కెనాల్ కల్వర్ట్ పునర్నిర్మాణ పనులను బుధవారం శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, శరవేగంగా మరమ్మతు పనులు చేస్తూ చెరువులకు సాగునీరు అందించేందుకు అధికారులు చేస్తున్న కృషిని ప్రశంసించారు. అనుకున్న సమయానికే పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మిగిలిన మరమ్మతులు చేపట్టి పుట్లూరు, కోమటికుంట్ల, గరుగుచింతలపల్లి చెరువులకు కచ్చితంగా నీరు అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

## బద్వేల్‌లో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు కృషి :టీడీపీ నేత మంచూరు

బద్వేల్ (చైతన్యరథం): అభివృద్ధిపథంలో పరుగులు పెడుతున్న నవ్యాంధ్రప్రదేశ్‌లో 8 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదించడం అభినందనీయమని టీడీపీ సీనియర్ నేత మంచూరు సూర్యనారాయణరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో అన్నారు. రాష్ట్రంలో సకల సౌకర్యాలతో ఏర్పాటు చేయనున్న కేంద్రీయ విద్యాలయాల ద్వారా 7,680 మంది విద్యార్థులు విద్యనభ్యసించడానికి, మరో 504 మందికి ఉద్యోగావకాశాలు ఏర్పడనున్నాయని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విద్యాభివృద్ధితో రాష్ట్రం సరికొత్త శిఖరాలకు చేరుకోబోతుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రకటించిన 8 కేంద్రీయ విద్యాలయాల్లో ఒకటి బద్వేల్ పట్టణానికి మంజూరయ్యేలా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త, యువ నాయకుడు రితీష్ రెడ్డిల ద్వారా కృషి చేస్తామని సూర్యనారాయణరెడ్డి తెలిపారు.



## శిల్పారామం కాలనీలో నీటి సమస్య పరిష్కారం

◆ పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డికి ప్రజల అభినందనలు

పుట్టపర్తి (చైతన్యరథం): పదేళ్లుగా నీటి సమస్యతో అల్లాడుతున్న శిల్పారామం కాలనీవాసుల కష్టాలు తీరాయి. పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని శిల్పారామం కాలనీలో తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని కొంతమంది కాలనీవాసులు ఫోన్ ద్వారా బుధవారం ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సింధూర రెడ్డి కేవలం నాలుగు గంటల్లోనే నూతన బోరు తవ్వకాన్ని ప్రారంభించి పరిష్కారాన్ని చూపించారు. దీంతో పుట్టపర్తి పట్టణ ప్రజలు, శిల్పారామం కాలనీవాసులు ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. మాట ఇచ్చిన నాలుగు గంటల్లోనే నీళ్లు ఇచ్చిన ఎమ్మెల్యేకి జీవితాంతం రుణపడి ఉంటామని శిల్పారామం కాలనీవాసులు పేర్కొన్నారు.

# స్కిల్ డిజైర్ టెక్నాలజీస్‌తో వైవీయూ ఒప్పందం

కడప (చైతన్యరథం): యోగివేమన విశ్వవిద్యాలయం విద్యార్థుల ప్రయోజనార్థం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు విస్తృతంగా చేస్తున్నట్లు విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య కె.కృష్ణారెడ్డి తెలిపారు. కడప యోగివేమన విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లోని స్కిల్ డిజైర్ టెక్నాలజీస్ ప్రైవేట్ సంస్థ మధ్య బుధవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయన తెలిపారు. విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య కృష్ణారెడ్డి సమక్షంలో వైవీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.పద్మ, స్కిల్ డిజైర్ సంస్థ సంచాలకులు శ్రీకాంత్ ముప్పాళ్ళ అవగాహన ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఈ ఎంవో యూ ద్వారా నైపుణ్యాభివృద్ధి కోర్సులు, ఇంటర్న్‌షిప్‌లు నిర్వహిస్తారన్నారు. మద్రాస్ ఐఐటి నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుందన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ అనుబంధ కళాశాలల్లో నైపుణ్యా భివృద్ధి కార్యక్రమాలు అభివృద్ధి చేయడమే ఈ ఒప్పందం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ, ఎంఎస్సీ, ఆర్ట్స్ విద్యార్థులకు ఉపయోగపడేలా కార్యక్రమాలు రూపకల్పన చేస్తామన్నారు. విద్యార్థులు వారి రెగ్యులర్ కోర్సులు అభ్యసిస్తూనే మిగిలిన సమయాల్లో స్కిల్ డిజైర్ సంస్థ ద్వారా ఉద్యోగ నైపుణ్య ఆధారిత శిక్షణ పొందవచ్చని వివరించారు. స్కిల్ డిజైర్, ఐఐటి మద్రాస్ సంస్థలు విద్యార్థులలో సాఫ్ట్ స్కిల్‌ను అభివృద్ధి చేస్తాయన్నారు. స్కిల్ డిజైర్ టెక్నాలజీతో ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి, మద్రాస్ ఐఐటీ వారు ఒప్పందం చేసుకోవడం విశేషమని తెలిపారు.

# 2031 నాటికి అణుశక్తి సామర్థ్యం మూడు రెట్లు పెంపు

◆ కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ స్పష్టీకరణ



న్యూఢిల్లీ: గడిచిన పదేళ్లలో భారత అణుశక్తి సామర్థ్యం రెండింతలు అయినట్లు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. లోక్‌సభలో బుధవారం ఆయన మాట్లాడుతూ, పదేళ్లలో 4780 మెగావాట్ల నుంచి 8081 మెగావాట్లకు అటామ్ పవర్ కెపాసిటీ పెరిగినట్లు చెప్పారు. 2014 నుంచి అటామిక్ పవర్ రంగంలో భారత్ కీలక మార్పులు చూసిందన్నారు. గడిచిన 60 ఏళ్లలో సాధించలేనిది, గత రెండు దశాబ్దాల్లో సాధించినట్లు మంత్రి తెలిపారు. ఇక 2031-32 నాటికి అణుశక్తి ఉత్పాదక సామర్థ్యం 22,480 మెగావాట్లకు పెరగనున్నట్లు జితేంద్ర అంచనా వేశారు. ఇది సాంకేతిక నిపుణత్వమే కాకుండా, దీనికి రాజకీయ కాంక్ష కూడా తోడైనట్లు ఆయన వెల్లడించారు. ప్రస్తుతం 50 శాతం విద్యుత్తును స్థానిక రాష్ట్రాలకు, 35 శాతం పక్క రాష్ట్రాలకు, 15శాతం జాతీయ గ్రిడ్‌కు కేటాయిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఫెడరల్ స్ఫూర్తితో ఈ ఫార్ములా అమలు చేస్తున్నట్లు చెప్పారు. కూడంకుళం, కల్పక్కం పవర్ జనరేటర్ యూనిట్లు 2014 తర్వాత భారీ స్థాయిలో అణుశక్తిని ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు.

అటామిక్ ఎనర్జీని చాలా శాంతియుగా, ఆవిష్కృత పద్ధతుల్లో వినియోగిస్తున్నట్లు చెప్పారు. దేశంలో 21 శాతం థోరియం నిల్వలు ఉన్నట్లు చెప్పారు. యురేనియంపై ఆధారపడటం తగ్గించేందుకు భవానీ ప్రాజెక్టు ద్వారా థోరియం నిల్వలను అన్వేషిస్తున్నట్లు తెలిపారు.

### 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్

అంతరిక్ష రంగంలో భారత్ చరిత్ర సృష్టిస్తున్నది. ఎప్పటికప్పుడు సరికొత్త విజయాలను సాధిస్తూ వస్తున్నది. తాజాగా కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ కీలక ప్రకటన చేశారు. 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్ ఉంటుందని వెల్లడించారు. సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించుకో బోతున్నామన్నారు. అలాగే, 2040 నాటికి చంద్రుడిపై భారతీయుడు కాలుమోపుతారన్నారు. ఫిబ్రవరి 27న తిరువనంతపురంలో గగన్‌యాన్ మిషన్‌కు సంబంధించిన వ్యోమగాముల పేర్లను ప్రకటించిన అనంతరం.. ప్రధాని నరేంద్ర మోదీ 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్ ఉంటుందని చెప్పారు. ఇప్పుడు ఈ కల త్వరలోనే నెరవేరబోతున్నది. భారత్ సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని నిర్మిస్తే.. చారిత్రాత్మక విజయంతో పాటు సొంత స్పేస్‌స్టేషన్ ఉన్న మూడో దేశంగా నిలువనున్నది.

భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ భారత్ స్పేస్ స్టేషన్ కోసం ప్రణాళికలు రూపొందించింది. 52 టన్నుల బీఏఎస్ తొలుత ముగ్గురు వ్యోమగాములు వెళ్లొచ్చు. భవిష్యత్‌లో దాని సామర్థ్యాన్ని ఆరుకి పెంచే యోచనలో ఉంది. బెంగళూరులోని యూఆర్ రావు శాటిలైట్ సెంటర్‌లో జరిగిన కన్నడ సాంకేతిక సదస్సులో ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడయ్యాయి. బీఏఎస్ అనేది లైఫ్ సైన్సెస్, మెడిసిన్ రంగాల్లో శాస్త్రీయ పరిశోధనలకు మద్దతు ఇచ్చేందుకు, అంతరిక్ష పరిశోధనలను మెరుగుపరిచేందుకు భారత్ అభివృద్ధి చేస్తున్న మాడ్యులర్ స్పేస్ స్టేషన్. తొలి మాడ్యుల్ 2028లో ఎల్‌వీఎం3 వాహకనౌక ద్వారా ప్రారంభించనున్నట్లు భావిస్తున్నారు. నాలుగు సంవత్సరాల తర్వాత స్పేస్‌స్టేషన్ రూపుదిద్దుకుంటుంది. స్పేస్‌స్టేషన్ మాడ్యుల్స్‌ని పలు దశల్లో నింగిలోకి పంపి ఆ తర్వాత అంతరిక్షంలోనే వాటిని అనుసంధానిస్తారు. 2035 నాటికి స్పేస్‌స్టేషన్ పూర్తవుతుంది. ప్రస్తుతం విశ్వంలో ఒకే స్పేస్‌స్టేషన్ ఉంది.

ప్రస్తుతం చైనా సైతం సొంతంగా ఇంటర్‌నేషనల్ స్పేస్‌స్టేషన్‌ను నిర్మిస్తున్నది. భారత్ సైతం బీఎస్ఏని నిర్మిస్తే మూడోదేశంగా నిలువనున్నది. ఈ స్టేషన్‌కు భారత అంతరిక్ష కేంద్రంగా నామకరణం చేశారు. ఇది భవిష్యత్తులో అంతరిక్ష యాత్రల కోసం మైక్రోగ్రావిటీ, మానవ ఆరోగ్యం, లైఫ్ సస్టెయినింగ్ టెక్నాలజీస్‌పై అధ్యయనానికి అనుమతి ఇస్తుంది. అమెరికా, చైనా దేశాలు ఇప్పటికే తమ వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపుతున్నాయి. తాజాగా ఆ జాబితాలో భారత్ పేరు సైతం చేరనున్నది. ఈ ప్రాజెక్ట్ లక్ష్యం యువ శాస్త్రవేత్తలను ప్రేరేపించడంతో పాటు అంతరిక్షరంగంలో కొత్త వ్యాపార అవకాశాలను సృష్టించడం. చంద్రయాన్-1తో చంద్రుడిపై తొలిసారిగా నీటిజాడలను గుర్తించింది. ఆ తర్వాత చంద్రయాన్-3తో దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన తొలి దేశంగా ఇస్రో నిలిచింది. భారత్ స్పేస్ స్టేషన్ సైతం గర్వకారణంగా నిలువనున్నది. అదే సమయంలో అంతరిక్ష పరిశోధనల్లో భారత దేశ స్థానాన్ని సుస్థిరం చేయనున్నది.

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఒంటరి పోరు

◆ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ స్పష్టీకరణ



న్యూఢిల్లీ (చైతన్యరథం): ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు మరికొద్ది రోజుల్లో నగారా మోగనుంది. ఈనేపథ్యంలో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. రానున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ ఒంటరిగానే బరిలో దిగుతోందని ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ స్పష్టం చేశారు.

కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకోవడం లేదని ఆయన ఖరాఖండిగా తేగేసి మరీ చెప్పారు. ఈ మేరకు బుధవారం ఎక్స్ ఖాతా వేదికగా ఎన్నికల పొత్తుపై మాజీ సీఎం కేజ్రీవాల్ ప్రకటించారు. అయితే ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్‌తో కలిసి కాంగ్రెస్ పార్టీ వెళ్తుందంటూ ప్రచారం మాత్రం జోరుగా సాగుతోంది.

అయితే తాజాగా మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఎక్స్ వేదికగా చేసిన ప్రకటనతో కాంగ్రెస్ పార్టీతో ఆప్ పొత్తు పెట్టుకోవడం లేదనే విషయం స్పష్టమైంది. ఈ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులకు సంబంధించిన రెండు జాబితాలను ఇప్పటికే ఆప్ విడుదల చేసిన విషయం విధితమే. దీంతో 39 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది.

ఢిల్లీ అసెంబ్లీకి వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో వరుసగా మరోసారి సత్తా చాటాలని ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. అయితే న్యూఢిల్లీ వేదికగా పాలన సాగిస్తున్న ఆప్‌కు గండి కొట్టాలని బీజేపీ యత్నిస్తోంది. ఆ క్రమంలో కమలనాథులు.. తమదైన శైలిలో ప్రణాళికలు సిద్ధం చేసుకొని ముందుకు సాగుతున్నారు. ఇక రెండో జాబితాలో 13 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు చోటు దక్కకపోవడం గమనార్హం.

అలాగే పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యేల సీట్లను సైతం ఈసారి మార్చింది. దీంతో మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా.. ఈసారి పట్పర్‌గంజ్ నుంచి కాకుండా.. జంగ్‌పుర నుంచి బరిలో నిలవనున్నారు. ఇంకోవైపు ఆప్‌కు చెందిన పలువురు కీలక నేతలు.. ఆ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరుతున్నారు.

అయితే ఈ ఏడాది మే, జూన్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఢిల్లీ మహానగరంలోని మొత్తం లోక్‌సభ స్థానాల్లో బీజేపీ ఘనవిజయం సాధించిన విషయం విధితమే. మరి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకి ప్రజలు పట్టం కడతారనేది తెలియాలంటే.. 2025, ఫిబ్రవరి వరకు వేచి చూడాలి.



# ప్రజలు కోరుకుంటే ఏఐపై చట్టాలను రూపొందిస్తాం

◆ కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ: ఒకవేళ దేశ ప్రజలు కోరుకుంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై చట్టాలను రూపొందిస్తామని కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. లోక్‌సభలో బుధవారం ఓ సభ్యుడి ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అకోలాకు చెందిన బీజేపీ ఎంపీ అనుప్ ధోత్రి ఆ ప్రశ్న వేశారు. కీలక రంగాల్లో ఏఐ డెవలప్మెంట్ గురించి ప్రభుత్వం తీసుకున్న చర్యలను వెల్లడించాలని ఆయన కోరారు. ఆ ప్రశ్నకు సమాధానంగా కావాలంటే ఏఐ చట్టాలను తీసుకువస్తామని మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. నైపుణ్యాభివృద్ధి గురించి మాట్లాడుతూ.. టెక్నాలజి అంటే పేద ప్రజలు వాడేది కాదు అన్నట్లు కాంగ్రెస్ వ్యవహరించిందని మంత్రి పేర్కొన్నారు. నైపుణ్య శిక్షణ కోసం 8.6 లక్షల మంది రిజిస్టర్ చేసుకున్నట్లు మంత్రి చెప్పారు. దేశవ్యాప్తంగా టెక్నాలజీని ప్రజాస్వామ్య పరచడమే ప్రధాని మోదీ ఉద్దేశమని మంత్రి వైష్ణవ్ చెప్పారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

◆ మావోయిస్టు మృతి

◆ మందుపాతర పేలి

ఇద్దరు జవాన్‌లకు గాయాలు

రాయపూర్: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో భద్రతా సిబ్బందికి, మావోయిస్టులకు మధ్య బుధవారం ఉదయం ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. గంగ్లూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ముంగా గ్రామంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఒక మావోయిస్టు మరణించాడు. ఈ సందర్భంగా మావోయిస్టులు మందుపాతర పేల్చడంతో ఇద్దరు భద్రతా సిబ్బందికి గాయాలయ్యాయి.



ముంగా గ్రామంలో మావోయిస్టు డివిజన్ కమిటీ మెంబర్ దినేష్ మొడియమ్, కమాండర్ వెల్లాతోపాటు 30 నుంచి 40 మంది భేటీ అయ్యారన్న సమాచారం మేరకు భద్రతా సిబ్బంది కూంబింగ్ ఆపరేషన్ చేపట్టింది. ఈ సందర్భంగా మావోయిస్టులు తారసపడటంతో ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. కాల్పుల శబ్దం ఆగిన అనంతరం భద్రతా సిబ్బంది పరిశీలించగా ఒక మావోయిస్టు మృతదేహం లభించింది. ఘటనా స్థలం నుంచి మావోయిస్టులకు సంబంధించిన 9 ఎంఎం పిస్టల్, ఒక మందుపాతర, ఆరు రిమోట్ స్విచ్‌లు, మావోయిస్టులకు సంబంధించిన ఇతర వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గాయపడ్డ డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డులను చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేర్పించారు. ఘటనా ప్రాంతంలో ఇంకా కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతున్నది.

# జమ్మూ కశ్మీర్‌లో ఉగ్ర కుట్ర భగ్నం

శ్రీనగర్: జమ్మూ కశ్మీర్‌లో భద్రతా బలగాలు ఉగ్రవాదుల కుట్రను భగ్నం చేశాయి. హంద్వారా-బారాముల్లా హైవేపై భద్రతా బలగాలు బుధవారం ఐఈడీని గుర్తించి నిర్వీర్యం చేశాయి. కుప్వారా జిల్లాలోని హంద్వారా ప్రాంతంలోని లాంగేట్ వద్ద హైవే వెంబడి అనుమానాస్పద బ్యాగ్‌ను పోలీసులు, ఆర్మీ సంయుక్త గస్తీ బృందం గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఆ తర్వాత డిస్పోజల్ టీం అక్కడకు చేరుకొని అనుమానాస్పద బ్యాగ్‌ను స్వాధీనం చేసుకొని.. ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదని పేర్కొన్నారు. ఇంతకు ముందు డిసెంబర్ 9న శ్రీనగర్-బారాముల్లా జాతీయ రహదారిపై టీసీపీ పల్‌హల్లాన్ వద్ద అనుమానాస్పద బ్యాగ్ కలకలం సృష్టించింది. సమాచారం అందుకున్న వెంటనే భద్రతా బలగాలు ఘటనాస్థలికి చేరుకున్నాయి. విచారణ అనంతరం బ్యాగ్‌లో ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్ అమర్చినట్లు గుర్తించారు. భద్రతా బలగాలు ఐఈడీని స్వాధీనం చేసుకుని ఉగ్రవాదుల దుశ్చర్యను తిప్పికొట్టారు. అనంతరం అనుమానాస్పద వస్తువును సైన్యం ధ్వంసం చేసింది.

